




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 8 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 105

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుళ త్రయోదశి ఉ.9.34, ఉత్తరాషాఢ రా.1.55 వర్జ్యం ఉ.10.38 నుంచి 12.10 వరకు తిరిగి తె.5.41 నుంచి
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.21 నుంచి 11.07 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు



# పొత్తు పొడిచింది



- ఢిల్లీలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బిజీ బిజీ
- బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో భేటీ
- 2014 పొత్తులు , ఫలితాలు రిపీట్ అవుతాయనే విశ్వాసం
- ఇప్పటికే జనసేన - టిడిపిల మధ్య సీట్ల పంపకం చివర అంకానికి
- 8 ఎంపీ, 25 ఎమ్మెల్యే సీట్లు బీజేపీ కోరుతున్నట్టు ప్రచారం
- మరి బిజేపి డిమాండ్లు నెరవేరటం ఎలా అన్నదే సందిగ్ధం

అమరావతి... ఏపీలో పొత్తుల రాజకీయం రోజుకో మలుపు తీసుకుంటూ ఆసక్తిరేపుతోంది. మేము సింగిల్ అని అధికార వైసీపీ ఇప్పటికే క్లారిటీ ఇచ్చేయగా.. టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీ ఎంట్రీపై ఉత్కంఠ రేగుతోంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఢిల్లీకి వెళ్లడంతో దీనిపై మరికొన్ని గంటల్లోనో, రోజుల్లోనో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు పొత్తుల అంశం.. కీలకంగా మారింది. : మరికొన్ని నెలల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలో ఏపీలో తమ పార్టీ జెండా ఎగురవేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. తాజాగా ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార వైసీపీని ఓడించడమే లక్ష్యంగా ఒక్కటైన టీడీపీ, జనసేన.. బీజేపీతో తుదిచర్చలు జరుపుతున్నాయి. అందులో భాగంగానే కమలం పార్టీ పెద్దలతో మాట్లాడేందుకు ఢిల్లీ వెళ్లారు చంద్రబాబు. ఈ చర్చలు సఫలమైతే.. 2014 పొత్తులు , ఫలితాలు రిపీట్ అవుతాయనే విశ్వాసంతో ఉన్నాయి టీడీపీ వర్గాలు. అమిత్‌షా చంద్రబాబు సమావేశం తర్వాత.. అసలు బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు ఉంటుందా? ఉండదా? అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే పొత్తులో 8 ఎంపీ, 25 ఎమ్మెల్యే సీట్లు బీజేపీ కోరుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. పొత్తు ఖాయమైతే విశాఖ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పురంధేశ్వరి బరిలో ఉండనున్నట్టు కూడా ప్రచారమవుతోంది. ఈ స్థానంపై ఆశలు పెట్టుకున్న సీఎం రమేష్‌ను.. టీడీపీ-బీజేపీ రాజ్యసభకు పంపే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- ఫైనాన్స్, ఐటీ స్టాకుల్లో లాభాల స్వీకరణ
- 34 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- ఒక పాయింట్ పెరిగిన నిఫ్టీ

## మంచివాళ్లకు గౌరవం ఉండదు

- లోక్‌మత్ మీడియా గ్రూప్ మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నితిన్ గడ్కరీ ప్రసంగం
- అవకాశవాద రాజకీయాలపై ఆందోళన వ్యక్తం చేసిన వైనం



6 లో

## నా ప్రాణాలకు ముప్పు



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మీకు 40 సీట్లైనా రావాలి

- కాంగ్రెస్‌కు ప్రధాని మోడీ చురకలు
- కాంగ్రెస్ పార్టీలో వారి నాయకులకే గ్యారంటీ లేదు
- అలాంటి వారు మా హామీలను ప్రశ్నిస్తారా?
- ఇప్పటికే చాలా భాగం కాంగ్రెస్ శత్రువులకు అప్పగించిన ఘన చరిత్ర కాంగ్రెస్‌ది
- ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసి మాకు పాఠాలు చెపుతారా?
- రాజ్యసభలో ప్రధాని మోడీ చలోక్తులతో సాగిన ప్రసంగం



2 లో

దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు.

## అంతా ఇంతే!



సంక్షేమం అంటే ఓటర్లకు గాలమేనా సార్

## కాళేశ్వరంపై వెనకడుగు

# ఎందుకు?

- సిబిఐ ని రంగంలోకి దించాలంటూ కోర్టు మెట్లెక్కిన వైనం
- కేంద్ర సంస్థల జోక్యానికి పిటిషన్
- వైఖరి స్పష్టం చేయని తెలంగాణ ప్రభుత్వం
- పలాయన మంత్రం-రేవంత్ తంత్రమా
- అధికార పగ్గాలు చేపట్టినా ఎడతెగని సస్పెన్స్
- మలుపులు జరుగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం
- మూడు రాష్ట్రాలకు ముప్పు తప్పదా!



3 లో


EMI Electronics Mart India Limited

**ELECTRONICS MART INDIA LIMITED**

CIN - L52605TG2018PLC126593

Regd. Office: D.No: 6-1-91, Shop No. 10, Ground Floor, Telephone Bhavan
Secretariat Road, Saifabad, Hyderabad, Telangana - 500 004

**Extract of Standalone and Consolidated Financial Results for the Quarter and Nine Months ended on 31st December 2023**

(Amount in millions of ₹ unless otherwise stated)

| Particulars | STANDALONE | | | | | | CONSOLIDATED | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Nine Months ended | | Year ended | Quarter ended | | | Nine Months ended | | Year ended |
| | 31-Dec-23 (Unaudited) | 30-Sep-23 (Unaudited) | 31-Dec-22 (Unaudited) | 31-Dec-23 (Unaudited) | 31-Dec-22 (Unaudited) | 31-Mar-23 (Audited) | 31-Dec-23 (Unaudited) | 30-Sep-23 (Unaudited) | 31-Dec-22 (Unaudited) | 31-Dec-23 (Unaudited) | 31-Dec-22 (Unaudited) | 31-Mar-23 (Audited) |
| Total income from Operations | 17,887.14 | 13,132.09 | 14,817.12 | 47,909.88 | 41,178.99 | 54,457.10 | 17,887.14 | 13,132.09 | 14,817.12 | 47,909.88 | 41,178.99 | 54,457.10 |
| Profit / (Loss) before tax, after exceptional items | 620.30 | 501.24 | 295.78 | 1,929.32 | 1,170.65 | 1,632.05 | 620.10 | 501.23 | 295.76 | 1,929.06 | 1,170.57 | 1,631.92 |
| Profit / (Loss) after tax | 457.85 | 373.77 | 219.06 | 1,434.25 | 866.97 | 1,228.13 | 457.65 | 373.76 | 219.04 | 1,433.99 | 866.89 | 1,228.00 |
| Total comprehensive income for the period | 458.84 | 374.77 | 220.81 | 1,437.23 | 872.23 | 1,232.10 | 458.64 | 374.76 | 220.79 | 1,436.97 | 872.15 | 1,231.97 |
| Equity share capital | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 |
| Other equity | | | | | | 7,996.15 | | | | | | 7,995.61 |
| Reserves (Excluding Revaluation Reserve) | | | | | | - | | | | | | - |
| Earnings per share after exceptional items (not annualised)(Face value of Rs.10/- each): | | | | | | | | | | | | |
| Basic | 1.19 | 0.97 | 0.59 | 3.73 | 2.68 | 3.63 | 1.19 | 0.97 | 0.59 | 3.73 | 2.68 | 3.63 |
| Diluted | 1.19 | 0.97 | 0.59 | 3.73 | 2.68 | 3.63 | 1.19 | 0.97 | 0.59 | 3.73 | 2.68 | 3.63 |

NOTES:

1 The unaudited standalone and consolidated financial results for the quarter ended 31st December 2023 and year to date results for the period 1st April 2023 to 31st December 2023 were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meetings held on 07th February 2024.

2 The unaudited standalone and consolidated financial results for the quarter ended 31st December 2023 and year to date results for the period 1st April 2023 to 31st December 2023 presented were subjected to a "Limited Review" by the Statutory Auditors of the Company. An unqualified report was issued by them thereon.

3 These unaudited standalone financial results have been prepared in accordance with the Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act, 2013 read with the relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and guidelines issued by the Securities and Exchange Board of India.

4 During the year ended 31st March 2023, the Company has completed Initial public offer (IPO) of 84,745,762 equity shares of the face value of INR 10 each at an issue price of INR 59 per equity share consisting of Fresh issue of equity shares. Total issue expenses are estimated to be INR 353.98 millions which has been adjusted against Securities Premium. The equity shares of the Company were listed on BSE Limited (BSE) and National Stock Exchange of India Limited (NSE) on 17th October, 2022.

5 The Company operates in a single reportable segment viz retail and wholesale sales of consumer durable and electronics products through its retail stores and online platforms. The Chief Operating Decision Maker ('CODM') reviews the results as a whole when making decisions about allocating resources and assessing performance of the Company.

6 The EPES for quarters and half year are not annualized.

By Order of the Board of Directors
for Electronics Mart India Limited

Date : 07th February 2024
Place: Hyderabad

Karan Bajaj
Chief Executive Officer
DIN: 07899639

BAJAJ ELECTRONICS | iQ | KITCHEN STORIES | AUDIO & BEYOND | ELECTRONICS MART | EASY KITCHENS



www.electronicsmartindia.com

## నిర్దేశిత లక్ష్యాల సాధనకు మరింత కృషి చేయాలి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో యూనిసెఫ్ సహకారంతో అమలవుతున్న వివిధ పథకాలపై బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి అధ్యక్షతన వార్షిక సంయుక్త రిఫ్లెక్సన్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో చిన్నారుల విద్య పై అంగన్ వాడీ వర్కర్లు,సూపర్ వైజర్లు, సిడిపిఓలకు అవగాహన కల్పించేందుకు యూనిసెఫ్ రూపొందించిన ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సును సిఎస్ ప్రారంభించారు. ఈసందర్భంగా సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూనిసెఫ్ సహకారంతో అమలువుతున్న వివిధ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు మరింత కృషి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు,పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.మహిళలు,చిన్నారుల సంక్షేమానిక సంబంధించిన వివధ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో యూనిసెఫ్ సహకారం కూడా అవసరం ఉందని ఆదిశగా తగిన తోడ్పాటును అందించాలని సిఎస్ విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో యూనిసెఫ్ చీఫ్ ఫీల్డు అధికారి డా.జీలలెం బి.టాఫ్సే మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నారుల సంక్షేమానికి అద్భుతమైన చర్యలు తీసుకుంటోందని అభినందించారు.

# మీకు 40 సీట్లైనా రావాలి




● కాంగ్రెస్‌కు ప్రధాని మోడీ చురకలు ● కాంగ్రెస్ పార్టీలో వారి నాయకులకే గ్యారంటీ లేదు ● అలాంటి వారు మా హామీలను ప్రశ్నిస్తారా? ● దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాల ప్రచారం ● ఇప్పటికే చాలా భాగం కాంగ్రెస్ శత్రువులకు అప్పగించిన ఘన చరిత్ర కాంగ్రెస్‌ది ● ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి మాకు పాఠాలు చెపుతారా? ● రాజ్యసభలో ప్రధాని మోడీ చలోక్తులతో సాగిన ప్రసంగం

ఢిల్లీ: దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభ లో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోంది అని ప్రధాని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను భారతరత్నతో సత్కరించింది అని మోదీ గుర్తుచేశారు.

ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ (మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ) ఎదురైంది. హస్తం పార్టీ 40 స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం మీరు 40 సీట్లైనా గెలవాలని నేను కోరుకుంటున్నా అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు (కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి (రాహుల్‌ను ఉద్దేశిస్తూ)ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు.

## కాంగ్రెస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ పానలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని వైఎస్సార్సీపీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజాధనాన్ని సొంత ఏటీఎంగా పరిగణిస్తుందని ఎద్దేవా చేశారు. యూపీఏ హయాంలో జరిగిన కుంభకోణాల జాబితా ఎప్పటికీ అంతం కాదని తెలిపారు. యూపీఏ దశాబ్ద పాలనలో రూ.12 లక్షల కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. బుధవారం రాజ్యసభలో మధ్యంతర బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

**సానుకూలమైన అంశాలతో మధ్యంతర బడ్జెట్**

ఈ బడ్జెట్‌లో చాలా సానుకూల అంశాలు ఉన్నాయని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. గతేడాది కంటే ఆరు శాతం అధికంగా రూ.47.65 లక్షల కోట్లు ఖర్చు చేయాలని మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిందని, రెవెన్యూ వసూళ్ళు రూ.30.8 లక్షల కోట్లుగా అంచనా వేయగా, గతేడాది కంటే వసూళ్ళు 12% ఎక్కువగా ఉందన్నారు. మొత్తంగా, ఇది దేశంలో అభివృద్ధి, వ్యయాలకు నిధులు సమకూరుస్తుందని తెలిపారు. ద్రవ్య లోటును 5.8% నుండి 5.1%కి తగ్గించాలని ప్రభుత్వ యోచన బాగుందని ఇది ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టంగా మార్చేందుకు తోడ్పడుతుందన్నారు. కొత్త పథకాల కోసం ఆర్థిక వ్యవహారాల శాఖకు మూలధన వ్యయంగా రూ.70,449 కోట్లు కేటాయించారని, ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంచడానికి సహాయపడుతుందన్నారు. గత రెండు దశాబ్దాల్లో పదేళ్లు కాంగ్రెస్‌వల్ల నష్టపోయామని, తదనంతర పదేళ్లలో దేశం వృద్ధి చెందిందన్నారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ దుష్పరిపాలన కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందనడానికి సాక్ష్యం గణాంకాలేనని అన్నారు.


## దేశంలో డర్టీ పొలిటీషియన్ చంద్రబాబు



బీజేపీ పెద్దలను కలిసేందుకు ఢిల్లీకి వెళ్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. అధికారం కోసం ఎవరి కాళ్లు పట్టుకోవడానికైనా చంద్రబాబు సిద్ధపడతారని ఆమె విమర్శించారు. దేశంలోనే ఆయన డర్టీ పొలిటీషియన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీ ముఖ్యమంత్రిగా పనికిరారని, ప్రధానిగా పనికిరారని చంద్రబాబు ఎన్నో రకాలుగా మాట్లాడారని... ఏపీకి వచ్చినప్పుడు టీడీపీ శ్రేణులు నల్ల జెండాలను ఎగరేయడాన్ని మోదీ మర్చిపోయి ఉండరనే తాను అనుకుంటున్నానని చెప్పారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తిరుమలకు వచ్చినప్పుడు ఆయన కారు మీద రాళ్లు వేయించిన చరిత్ర చంద్రబాబుదని రోజా అన్నారు. బీజేపీతో ఉన్నప్పుడు సొంత లాభాలను చూసుకుని... ఆ తర్వాత కాంగ్రెస్ తో చేతులు కలిపారని... ఇప్పుడు మళ్లీ బీజేపీతో కలిసేందుకు వెళ్తున్నారని విమర్శించారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. సీఎం కావడం కోసం ఎవరితోనైనా కలిసేందుకు చంద్రబాబు సిద్ధపడతారని... ఈ విషయాన్ని మోదీ గమనించాలని చెప్పారు.

# రూ.2.86 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్

● వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిచ్చాం : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ● బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రూపకల్పన ● చాణక్యుడి తరహాలో సీఎం జగన్ పాలిస్తున్నారని ప్రశంస ● రెవెన్యూ వ్యయం రూ. 2,30,110.41 కోట్లు ● మూలధన వ్యయం రూ. 30,530.18 కోట్లు ● రెవెన్యూ లోటు రూ. 24,758.22 కోట్లు ● ద్రవ్య లోటు రూ. 55,817.50 కోట్లు ● జీఎస్డీపీలో ద్రవ్యలోటు 3.51 శాతం ● రెవెన్యూ లోటు 1.56 శాతం



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86,389 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2,30,110 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.30,530 కోట్ల మూలధన వ్యయంతో పద్దును ప్రతిపాదించారు. రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటును అంచనా వేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 3.51 శాతం మేర ద్రవ్యలోటు, 1.56 శాతం రెవెన్యూ లోటు ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై నెలల వరకే ఆమోదం తీసుకుంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత కొత్తగా కొలువుదీరే ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

**బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం**

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఏపీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ చాణక్యుడి తరహాలో పాలన అందిస్తున్నారని కొనియాడారు. బుధవారం అసెంబ్లీలో ఓట్ ఆన్ బడ్జెట్ ప్రవేశపెట్టి మంత్రి బుగ్గన ప్రసంగించారు. అంబేద్కర్ ఆశయాలే తమ ప్రభుత్వానికి ఆదర్శమని, రాష్ట్రంలోని ఏ బలహీన వర్గాన్నీ విస్మరించకూడదన్న వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో ఈ బడ్జెట్ కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐదేళ్ల కిందట తాను ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ప్రసంగాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి పాత, మూస పద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంబించామని బడ్జెట్ ప్రసంగంలో మంత్రి బుగ్గన తెలిపారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టామన్నారు.

**అట్టడుగు ప్రజల అభ్యున్నతికి బడ్జెట్ లో పెద్దపీట :** అట్టడుగు ప్రజల అభ్యున్నతికి బడ్జెట్ లో పెద్దపీట వేసినట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. చరిత్రలో ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథలా భావించి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో బడ్జెట్ ప్రతులకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా ఉండి ఉంటే, కోవిడ్-19 విపత్తు రాకపోయినట్లైతే ఏపీలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే వారమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. అయినప్పటికీ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో చేయాల్సిన దాని కన్నా అట్టడుగు వర్గాలకు ఎక్కువ మేలు చేశామన్నారు. ప్రభుత్వం లేకపోతే బతకడమే కష్టంగా ఉన్న నిస్సహాయ పేద వర్గాలే తమ ప్రాధాన్యతగా మంత్రి తెలిపారు. గత ఐదేళ్ల బడ్జెట్ లో విద్య, వైద్యం, మహిళా సాధికారత, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు ఆయన వివరించారు. అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి ఛాంబర్ లో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బడ్జెట్ ప్రతులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అందజేశారు. అంతకుముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశపెట్టే సందర్భంగా ఓటాన్ ఎకౌంటు బడ్జెట్ పత్రాలను కనకదుర్గమ్మ పాదాల చెంత ఉంచి ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి కే వి వి సత్య నారాయణ, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి బి సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**'కాపీ' కొట్టడమే.. టీడీపీ కాపీరైట్..పేటెంట్ రైట్ :** 'కాపీ' కొట్టడమే తెలుగుదేశం పార్టీ కాపీ రైట్..పేటెంట్ రైట్ అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో అన్నారు. 'బైబై బాబు' నినాదాన్ని కాపీ కొట్టి ఇప్పుడు ఆందోళన చేస్తుండడమే అందుకు నిదర్శనమన్నారు. బుధవారం కరపత్రాలతో టీడీపీ నిర్వహించిన ఆందోళన కూడా కాపీయే అన్నారు. పక్క రాష్ట్రాల్లోని ప్రఖ్యాత పథకాలను తీసుకువచ్చి వాటిని కాపీ చేసి అమలు చేస్తామని టీడీపీ చెప్పడం కాపీకి పరాకాష్ఠ అన్నారు. కేవలం సభను జరగనీయకుండా చేయడమే లక్ష్యంగా విపక్షాలు ఆందోళన చేస్తుందన్నారు. పేపర్లు చింపి స్పీకర్ కు విసిరేసి, గట్టిగా అరిచి టీవీల్లో కనబడడం కోసమే మినహా ప్రజా సమస్యలపట్ల టీడీపీకి చిత్తశుద్ధిలేదన్నారు. ఆందోళన చేయడానికి ఇష్టపడని టీడీపీ సీనియర్ నాయకులను సైతం బలవంతం చేసి పోడియం దగ్గరకు లాగుతుండడం బాధాకరమన్నారు. ఉపముఖ్యమంత్రి, హోం మంత్రిగా గతంలో బాధ్యతలు నిర్వహించిన నిమ్మకాయల చినరాజప్ప, అనుభవజ్ఞులైన గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గణ వెంకటరెడ్డిలకు ఆందోళన చేయడం ఇష్టం లేకున్నా టీడీపీ ఆందోళనకు పురిగొల్పుతుందన్నారు. యావత్ రాష్ట్ర ప్రజలు ఎదురుచూసే బడ్జెట్ డే రోజు ఇలా ఆందోళన చేయడం, అడ్డుపడడం వల్ల సభకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు చేపట్టాలని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచన మేరకు టీడీపీ సభ్యులైన నందమూరి బాలకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, వెంకటరెడ్డి నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రామనాయుడు, రామరాజు, డోలా బాల వీరాంజనేయస్వామిలను ఒక్కరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు.


## నా ప్రాణాలకు ముప్పు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తన భద్రత విషయంలో ఏపీ సీఎం జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు . ఏదో కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని అన్నారు. బుధవారం బహిరంగ సభలో మాట్లాడిన వైఎస్ షర్మిల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తాను తిరిగినప్పుడు తనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు షర్మిల. కానీ అందుకు విరుద్ధంగా భద్రతను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఒక మహిళని అని కూడా చూడకుండా, ఒక పార్టీకి అధ్యక్షురాలిని అనే గౌరవం కూడా లేకుండా అవమానిస్తున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తనకు సెక్యూరిటీ కల్పించడం లేదంటే ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి ఉందా? అని ప్రశ్నించారు. మీకు సెక్యూరిటీ, మీ పెద్ద కోటలో మీరు ఉంటే సరిపోతుందా? అని సీఎం జగన్‌ను నేరుగా అటాక్ చేశారు. ప్రతిపక్షాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం లేదా? అని ఫైర్ అయ్యారు. అంతేకాదు తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రమాదం సంభవించడమే కాక, ప్రమాదం కల్పించే వారిలో కూడా మీవారు కూడా ఉంటారనేగా దాని అర్థం అంటూ సీఎం జగన్‌ను టార్గెట్ చేస్తూ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో ఏపీ సి సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కెవిపి రామచంద్రరావు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా ఎయిర్ పోర్టులో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ, నరహరిశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు.

# పొత్తు పొడిచింది!





● ఢిల్లీలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బిజీ బిజీ ● బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో భేటీ ● 2014 పొత్తులు , ఫలితాలు రిపీట్ అవుతాయనే విశ్వాసం ● ఇప్పటికే జనసేన - టిడిపిల మధ్య సీట్ల పంపకం చివర అంకానికి ● 8 ఎంపీ, 25 ఎమ్మెల్యే సీట్లు బీజేపీ కోరుతున్నట్టు ప్రచారం ● మరి బిజేపి డిమాండ్లు నెరవేరటం ఎలా అన్నదే సందిగ్ధం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి... ఏపీలో పొత్తుల రాజకీయం రోజుకో మలుపు తీసుకుంటూ ఆసక్తిరేపుతోంది. మేము సింగిల్ అని అధికార వైసీపీ ఇప్పటికే క్లారిటీ ఇచ్చేయగా.. టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీ ఎంట్రీపై ఉత్కంఠ రేగుతోంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఢిల్లీకి వెళ్లడంతో దీనిపై మరికొన్ని గంటల్లోనో, రోజుల్లోనో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు పొత్తుల అంశం.. కీలకంగా మారింది. : మరికొన్ని నెలల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలో ఏపీలో తమ పార్టీ జెండా ఎగురవేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. తాజాగా ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార వైసీపీని ఓడించడమే లక్ష్యంగా ఒక్కటైన టీడీపీ, జనసేన.. బీజేపీతో తుదిచర్చలు జరుపుతున్నాయి. అందులో భాగంగానే కమలం పార్టీ పెద్దలతో మాట్లాడేందుకు ఢిల్లీ వెళ్లారు చంద్రబాబు. ఈ చర్చలు సఫలమైతే.. 2014 పొత్తులు , ఫలితాలు రిపీట్ అవుతాయనే విశ్వాసంతో ఉన్నాయి టీడీపీ వర్గాలు. అమిత్‌షా చంద్రబాబు సమావేశం తర్వాత.. అసలు బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు ఉంటుందా? ఉండదా? అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే పొత్తులో 8 ఎంపీ, 25 ఎమ్మెల్యే సీట్లు బీజేపీ కోరుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. పొత్తు ఖాయమైతే విశాఖ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పురంధేశ్వరి బరిలో ఉండనున్నట్టు కూడా ప్రచారమవుతోంది. ఈ స్థానంపై ఆశలు పెట్టుకున్న సీఎం రమేష్‌ను.. టీడీపీ-బీజేపీ రాజ్యసభకు పంపే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరో 7 ఎంపీ స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులుగా కీలక నేతల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, విపక్షాల పొత్తులతో తమకు ఎలాంటి నష్టం లేదంటోంది అధికార వైసీపీ. ఇప్పటికే అవి గాలికి కొట్టుకుపోయే పొత్తులంటూ అసెంబ్లీ సాక్షిగా జగన్ కొట్టిపారేశారు. ఇక, 2014 ఫలితాలు రిపీటయ్యే అవకాశమే లేదన్నారు మంత్రి రోజా. అన్ని పార్టీలు ఒక్కటయ్యాయంటేనే.. వైసీపీ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు మరో మంత్రి కాకాణి.టీడీపీ, జనసేన మధ్య సీట్ల లెక్క తేలడం లేదు. చంద్రబాబు, పవన్ ఒకే అనుకున్నా గ్రౌండ్ లెవల్‌లో తీవ్ర పోటీ నెలకొంది. దాదావు 35 నుంచి 40 సీట్లలో టీడీపీ, జనసేన మధ్య పోటీ ఉంది. తామే పోటీ చేస్తామని ఇరు పార్టీ నేతల పట్టు పడుతున్నారు. టీడీపీ, జనసేన మధ్య సీట్ల లెక్క తేలడం లేదు. చంద్రబాబు, పవన్ ఒకే అనుకున్నా గ్రౌండ్ లెవల్‌లో తీవ్ర పోటీ నెలకొంది. దాదావు 35 నుంచి 40 సీట్లలో టీడీపీ, జనసేన మధ్య పోటీ ఉంది. తామే పోటీ చేస్తామని ఇరు పార్టీ నేతల పట్టు పడుతున్నారు. అయితే, ఇంకా పొత్తు ఖరారు కాకముందే.. విపక్షాల్లో ఆశావహుల నుంచి హాట్ కామెంట్స్ వచ్చేస్తున్నాయి. అనంతపురం ఎంపీ సీటుపై మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే అందుకు ఉదాహరణగా చెప్పొచ్చు.

**కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో బాబు భేటీ**

భారీ సంఖ్యలో ఉన్న ఆశావహుల్ని బుజ్జగించడం.. కూటమి పార్టీలకు పెద్ద తలనొప్పి కావొచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక, బీజేపీతో టీడీపీ,జనసేన పొత్తు.. రాజకీయంగా ఎవరికి నష్టం, ఎవరికి లాభం? అనే చర్చ కూడా నడుస్తోందిప్పుడు. మరోవైపు ఆయన బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అక్కడ విమానాశ్రయం నుంచి నేరుగా గల్లా జయదేవ్ నివాసానికి వెళ్లారు. రాత్ర 7.30 గంటలకు బీజేపీ పెద్దలతో అమిత్ షా నివాసంలో భేటీ అయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో టీడీపీ అధినేత భేటీ అయి ఏపీలో రాజకీయ పరిస్థితులు, ఓటర్ల జాబితాలో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు, విపక్ష నేతలపై జరుగుతున్న దాడులు వంటి అంశాలపై చర్చ జరిపినట్లు సమాచారం. అలాగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగ బీజేపీతో పొత్తు కుదుర్చుకుంటే మాత్రం టీడీపీకి ఆత్మ్య స్వాఎశ్యేల్ల అభిప్రాయం వ్యుల్ల్వతోంది. బీజేపీతో టీడీపీ-జ్నేన కూట్మి పొత్తు వ్ల ముస్లిం, క్రిస్టియ్న్ మైనార్టీలు, ద్ళితులు, గిరిజ్నులు ఆ పార్టీల్కు దూర్మ్వతారు. అలాగే విభ్జిత ఆంధ్ర్ప్రేశ్‌కు కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ ద్రోహం చేసింద్న్న ఆగ్ర్హం ఏపీ ప్ర్జానీకంలో బ్లంగా వుంది. ఈ ఆగ్ర్హం రానున్న ఎన్నిక్లో బీజేపీతో అంట్కాగిన పార్టీల్పై తీవ్ర ప్ర్భావం చూపున్ద్ని పౌర స్మాజం అంటోంది. బీజేపీతో టీడీపీ-జ్నేన కూట్మి పొత్తు కుదుర్చుకోవాల్ని వైసీపీ కోరుకుంటోంది.

## ఇరిగేషన్‌లో భారీ కుదుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్- చీఫ్ మురళీధర్ ను రాజీనామా చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం ఆదేశించింది.అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు ఇన్చార్జి ఇఎన్సి వెంకటేశ్వరావును సర్వీసు నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మెడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిన అంశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రుల బృందం స్వయంగా మెడిగడ్డ తోపాటు బ్యారేజ్ లను సందర్శించి డ్యామేజ్ లను పరిశీలించారు.విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి అందడంతో అధికారులపై చర్యలకు ఉపక్రమించింది.విజిలెన్స్ విచారణ లో విస్తుపోయే నిజాలు బయటపడడం విశేషం.నివేదిక ఆధారంగా చర్యలకు పూనుకున్న ప్రభుత్వం తో అధికారవర్గాలలో కలకలం చెలరేగింది. కాళేశ్వరం ఇంచార్జ్ ఈఎన్ సి వెంకటేశ్వర్ రావ్ ను సర్వీసు నుంచి తొలగిస్తూ తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరిగింది. వారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నీటి పారుదల శాఖ లో ప్రక్షాళన చేయడంలో సంచనలంగా మారిన వ్యవహారంగా మారింది.కాళేశ్వరం అవినీతి విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలకు పూనుకోవడంతో ఇంకా ఎంత మందిపై చర్యలు ఉంటాయోనని చర్చ ప్రారంభమైంది.అసెంబ్లీ సమావేశాలలో నీటి పారుదల పై శ్వేత పత్రం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. శ్వేతపత్రం ముందే భారీ చర్యలకు ప్రభుత్వం పూనుకోవడంతో రాష్ట్రంలో సంచలన అంశంగా మారిపోయిన కాళేశ్వరం వ్యవహారం.కాళేశ్వరం ప్రాజెక్టు 90 వేల కోట్లతో నిర్మించిన ప్రయోజనం లేకపోగా చివరకు అప్పులు మీద పడి గుదిబండగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

**సంచలనం సృష్టిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అనేక కథనాలు బహిర్గతం అవుతున్నాయి. ప్రత్యేకించి కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి టిపిసిసి అధ్యక్షుని హెూదాలో రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు ప్రభుత్వంలోకి వచ్చిన అనంతరం అనేక విమర్శలకు ఆస్కారం ఇస్తున్నది. ప్రత్యేకించి కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో ఎన్నికల ముందు సిబిఐ విచారణకు డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి దీనికి సంబంధించి మెతక వైఖరిని అలంబిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**



# కాళేశ్వరంపై వెనకడుగు ఎందుకు?

## పలాయన మంత్రం- రేవంత్ తంత్రమా?

- ఢిల్లీ హైకోర్టు టు తెలంగాణ హైకోర్టు
- సిబిఐ ని రంగంలోకి దించాలంటూ కోర్టు మెట్లెక్కిన వైనం
- కేంద్ర సంస్థల జోక్యానికి పిటిషన్
- వైఖరి స్పష్టం చేయని తెలంగాణ ప్రభుత్వం
- సిబిఐ విచారణ పై రాని స్పష్టత
- అధికార పగ్గాలు చేపట్టినా ఎడతెగని సస్పెన్స్
- మలుపులు జరుగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం
- కేంద్ర బిందువుగా మారిన సిబిఐ విచారణ డిమాండ్
- మూడు రాష్ట్రాలకు ముప్పు తప్పదా!
- సీరియస్ గా పరిగణించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ

కాళేశ్వరం ఎపిసోడ్ విషయంలో లోతైన విచారణ, కేసుల నమోదు కోసం కాంగ్రెస్ నేత అయిన గోపిశెట్టి నిరంజన్ ఢిల్లీ హైకోర్టులో కేసు దాఖలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన అభియోగాలను మోపారు. అయితే కొసమెరుపు ఏమిటంటే ఎన్నికల ముందు మేడిగడ్డ బ్యారేజీ వద్ద కుంగిన ఘటన నేపథ్యంలో అప్పటి పాలకుపక్షంపై అప్పట్లో పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దాదాపు యుద్ధం చేసినంత పనిచేశారు. ఎన్నికల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ బ్యారేజ్ ఘటనను కూడా ప్రచార అస్త్రంగా వినియోగించు కున్నారు. ఆ క్రమంలోనే ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ నేత గోపిశెట్టి నిరంజన్ కేసు కూడా దాఖలు చేయడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అప్పట్లో దాఖలైన కేసు అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారానికి రావడం జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై రాజీలేని పోరాటం నిర్వహించి రాజకీయ లబ్ది సైతం పొందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం జరిగిపోయింది. కానీ భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వంపై అప్పట్లో ఢిల్లీ హైకోర్టు మరియు తెలంగాణ హైకోర్టు లో పిటిషన్ లు సైతం దాఖలు చేసిన నేపథ్యం అప్పట్లో సంచలనమైంది.

కానీ ఆరోపణలు చేసిన నేత సాక్షాత్తు ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. కోర్టులు కానీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు గాని కార్యాచరణను ప్రారంభించాలని ఆరోపణల వర్షం కురిపించిన రేవంత్ రెడ్డి, తాజాగా అత్యంత కీలకమైన పదవిలో ఉన్నారు. ముఖ్యమంత్రి పదవిని మాత్రం అధిష్టించినప్పటికీ, మరోవైపు కాంగ్రెస్ నేత హైకోర్టులో దాఖలు చేసిన కేసు విషయమై స్పందించడం లేదనే చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వమే జోక్యం చేసుకొని కేంద్ర సంస్థల దర్యాప్తునకు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అధికారికంగా కోరే అవకాశాలు సుస్పష్టం. అయినప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్న దాఖలాలు లేవు. ఒకవైపు కోర్టులో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై న్యాయం చేయాలని కాంగ్రెస్ నేత కోరుతున్నారు. ఈ కేసును ప్రభావితం చేయగలిగిన స్థితిలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడుగు ముందుకు పడకపోవడంలోని ఔచిత్యాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వనికి, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. ఫలితంగా రాజకీయ వాతావరణం కూడా వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య పరస్పర వాగ్యుద్ధం తో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది .ప్రత్యేకించి ఇరిగేషన్ రంగంపై గత ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్ చేశారని వార్తలు వినవస్తున్నాయి.


### ఢిల్లీ హైకోర్టు టు హైదరాబాద్ హైకోర్టు

తెలిసిన వివరాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ ఢిల్లీ హైకోర్టులో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద కుంగిపోయిన నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, గత నవంబర్ 21వ తేదీన తెలంగాణ హైకోర్టులో కేసు దాఖలు చేసేందుకు బదలాయించడం జరిగింది. ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ లో కాంగ్రెస్ నేత నిరంజన్ తీవ్రమైన అభియోగాలను అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై చేశారు. ప్రత్యేకించి కేసీఆర్ సర్కార్ పై బహుముఖ ఆరోపణలకు దిగారు. ప్రాధాన్యత ప్రాతిపదికన విచారణ ప్రారంభించాలని కోరారు. అయితే ఢిల్లీ హైకోర్టు వివిధ అంశాలపై విచారించి చివరకు తెలంగాణ హైకోర్టుకు కేసును బదిలీ చేసేందుకు పిటిషనర్ కు అనుమతి ఇచ్చింది.

### తీవ్రమైన అభియోగాలు ఇవే

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం కేసీఆర్ ప్రభుత్వం 1,25,000 కోట్ల రూపాయల అంచనా వ్యయాన్ని రూపొందించిందని ఢిల్లీ హైకోర్టుకు నివేదించడం జరిగింది. వివిధ సంస్థల నుంచి 86,065.01 కోట్ల రూపాయలను రుణ సమీకరణ చేశారని, 59,539 కోట్ల రూపాయలను ప్రాజెక్టు ఖర్చుల నిమిత్తం చెల్లించడం కూడా జరిగిపోయిందని నివేదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విషయమై 2021 నవంబర్ 11వ తేదీన లోక్సభలో కేంద్ర జల శక్తి శాఖ సైతం అధికారికంగా సమాధానం ఇచ్చిన విషయాన్ని పిటిషనర్ పొందుపరిచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గత అక్టోబర్ 21వ తేదీన కుంగిపోయిన ఘటన నేపథ్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విచారణ, కేసుల నమోదు, చర్యల నిమిత్తం పలుమార్లు కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. పబ్లిక్ ఇంట్రెస్టింగ్ లిటిగేషన్ కేసులో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను,తెలంగాణ చీఫ్ సెక్రటరీ, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్, సిబిఐ డైరెక్టర్, నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, నాబార్డు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ లను ప్రతివాదులుగా చేర్చడం జరిగింది.

## లోతైన దర్యాప్తుకే మంత్రి మొగ్గు



ఎన్నికలకు ముందు, అనంతరం వార్తలలో నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం కేంద్ర సంస్థల చే దర్యాప్తు అనుకూలంగా ఉండడం విశేషం. అయితే ఈ విషయమై ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్టు చెబుతున్నారు. ఫలితంగానే సిబిఐ విచారణకు సంబంధించి ప్రభుత్వానికి స్పష్టత రావడంలో జాప్యం జరుగుతున్నదని చెబుతున్నారు. ఇప్పటికే కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ రెడ్డి సైతం అధికారికంగా, క్షేత్రస్థాయిలో సమీక్ష సైతం నిర్వహించడం జరిగింది.

### మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ కేసును సిబిఐకి బదిలీ చేయండి

ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్ లో భాగంగా గత అక్టోబర్ 22వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవ్పూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన 174/2023 ఎఫ్ ఐ ఆర్ కేసును విచారణ నిమిత్తం సిబిఐ కి బదిలీ చేయాలని కోరారు.

## సీబీఐ అఫిడవిట్ కలకలం



ఒక వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ దుమారం చెలరేగుతున్న నేపథ్యంలో, మరో వైపు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారి డి. కళ్యాణ్ చక్రవర్తి తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో దర్యాప్తుకు సిద్ధంఅంటూ ఆఫిడవిట్ దాఖలు చేయడం ప్రాధాన్యతను సంతరించు కుంది. ఆ దిశగా గౌరవ హైకోర్టు నుంచి గాని రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాని ఆదేశాలు వస్తే విచారణ ప్రారంభిస్తామని కూడా స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి వైఖరిపై ఉత్కంఠ

అధికారంలోకి వచ్చిన అనంతరం వివిధ అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సమీక్షల ద్వారా బేరీజు వేశారు. కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు.నిపుణుల కమిటీ నివేదికకు కూడా ఆదేశాలు ఇచ్చారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోరిన సిబిఐ విచారణ విషయమై స్పష్టత ఇవ్వడంలో వెనకంజ వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఢిల్లీ హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టుకు మారిన కాళేశ్వరం ప్రాజెక్టు అంశానికి సంబంధించిన కేసు విషయమై కూడా భవిష్యత్ పరిణామాలపై స్పష్టత ఇవ్వకపోవడం మరో విశేషం. ఒకవైపు సిబిఐ కి విచారణకు అధికారిక హెూదాలో కేంద్రాన్ని కోరేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనకంజ వేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మరోవైపు హైకోర్టులో సిబిఐ విచారణ, ఇతర సాంకేతిక, జనరల్ , కీలక అంశాలపై జరుగుతున్న కేసు పై మీనమేషాలు లెక్కిస్తున్నారనే ప్రచారం సర్వత్రా జరుగుతున్నది.

ఆపరేషన్ అండ్ మెయిన్టెనెన్స్ లో కూడా యాజమాన్యం డొల్లతనం బయటపడిందని గత నవంబర్ ఒకటో తేదీన ఇచ్చిన నివేదికలో వివరించిన విషయాన్ని హైకోర్టులో ప్రస్తావించడం జరిగింది.

### మూడు రాష్ట్రాలకు ముప్పు

ఇదిలా ఉండగా ప్రజల భద్రత కు సంబంధించి చర్యలు తీసుకోవడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన వైఖరి వల్ల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాల ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నదని నివేదిక పేర్కొంది. ప్రత్యేకించి తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన తీరును ప్రస్తావించారు. మరో అడుగు ముందుకు వేసిన పిటిషనర్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శినీ గత నవంబర్ 7వ తేదీన కోరిన విషయాన్ని కూడా హైకోర్టులో ప్రస్తావించడం జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో కేంద్రం జరిపి సమర్పించిన నివేదికను తెలంగాణ ప్రభుత్వం తప్పు పట్టడం విడ్డూరంగా ఉందని కూడా పేర్కొన్నారు. అనేక అవినీతి కార్యక్రమాలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగాయని, సాంకేతిక వైఫల్యాలు వెలుగు చూశాయని, యాజమాన్య ప్రభుత్వం పౌర సమాజం చేసిన ఎలాంటి ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోలేదని కూడా ఆరోపించారు.

**- వి.వీరాంజనేయులు,**
**తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్**

## పక్కా ఆధారాలు



ఢిల్లీ హైకోర్టులో సమర్పించిన పిటిషన్ లో భాగంగా గత నవంబర్ ఒకటో తేదీన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక నేపథ్యంలో క్రిమినల్ కేసు రాష్ట్ర ప్రభుత్వంపై నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా డ్యాం భద్రత చట్టం ప్రకారం పూర్తి విచారణ ప్రారంభించాలని అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వం , ఎన్ డి ఎస్ ఏ, సి.బి.ఐ, నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్ లపై చర్యలు తీసుకోవాలని, తగిన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. మేడిగడ్డ తో పాటు ఇతర అంశాల విషయంలో భద్రత అంశాలను తెలంగాణ సర్కారు పట్టించుకోలేదని ఆరోపించారు. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ పై విచారణ ప్రారంభించాలని కోరారు. ఆ దిశగాసి.బి.ఐ కి ఆదేశాలు సైతం ఇవ్వాలని కోరడం జరిగింది. ప్రత్యేకించి 86 వేల కోట్లకు పైగా వివిధ బ్యాంకుల నుంచి మరియు సంస్థల నుంచి తీసుకున్న రుణాలపై , జరిగిన లావాదేవీలపైవిచారణ ప్రారంభించాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ పేర్కొన్నారు.

## సిబిఐ దర్యాప్తు ఆదేశించలేరా!

అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తక్షణమే కేంద్ర దర్యాప్తు సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నకు ఇదమిద్ధంగా సమాధానం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, ఇప్పుడు మంత్రులుగా ఉన్న నేతలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు కూడా సిబిఐ దర్యాప్తునకు కోరిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి నుంచి ఆ దిశగా పెద్దగా స్పందన ఉన్నట్టు కనిపించడం లేదు. ఫలితంగా మంత్రులు కూడా గళం విప్పడం లేదనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే నిపుణుల కమిటీ దిశగా కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోవడం జరిగింది. సి.బి.ఐ విచారణ విషయంలో దీనికి సంబంధించి ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన వైఖరి లేకపోవడంతో అధికార పక్షంలో సైతం సందిగ్ధత నెలకొంది.

### నిపుణుల కమిటీ నివేదిక తేటతెల్లం- ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద రెండు నుంచి మూడు ఫీట్ల మేరకు కుంగిపోయిన ఘటనను తీవ్రంగా పరిగణించాలని కూడా పిటిషనర్ గోపిశెట్టి నిరంజన్ కోరారు. గత సంవత్సరం అక్టోబర్ 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ కి చెందిన ఆరుగురు సభ్యుల నిపుణుల బృందం పర్యటించిన విషయాన్ని కూడా పేర్కొన్నారు. అంతే కాకుండా కమిటీ ప్రాజెక్టు నిర్మాణంలో మరియు నిర్వహణలో సర్కార్ వైఫల్యాలను బట్టబయలు చేసిందని వివరించారు. ప్రాజెక్టు వద్ద పునరావాస అంశాలను పట్టించుకోకుండా డి.ఎస్.ఏ 2021 నిబంధనలను నిర్లక్ష్యం చేసిందని నిపుణులు పేర్కొన్నారని తెలిపారు.ప్రజల మరియు ఆర్థికపరమైన అంశాలను ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. 2019-20 సంవత్సరాల మధ్య కాలంలో సిమెంట్ కాంక్రీట్ బ్లాక్ ల విషయంలో సాంకేతిక తప్పిదం జరిగిందన్నారు.




యుక్త వయస్సులో ఉన్న దంపతులు పెళ్లి అయిన ఏడాదిలో సంతానం కలగకపోతే వంధ్యత్వం లేదా సంతానలేమి సమస్యగా పరిగణిస్తారు. అలాంటి జంటలు మానసికంగా కుంగిపోకుండా, ఏళ్ల తరబడి మదనపడకుండా, సమాజం వేలెత్తి చూపుతుందని అతిగా ఆలోచించకుండా వెంటనే సంతాన సాఫల్యత కోసం వైద్యులను సంప్రదిస్తే మంచిదని సలహా కూడా ఇస్తున్నారు. సంతానలేమి లేదా వంధ్యత్వం (ఇన్ఫెర్టిలిటీ) అనేది ప్రపంచ గంభీర సమస్యగా పరిణమిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 8–10 శాతం వరకు జంటలు సంతానలేమితో బాధపడుతు న్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 60 – 80 మిలియన్ల జంటలు, అందులో 25 శాతం (15 – 20 మిలియన్లు) భారత జంటలు సంతానలేమితో సతమతం అవుతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రతి నలుగురు జంటల్లో ఒక జంట వంధ్యత్వం అనబడే చిక్కులో పడవచ్చని డబ్ల్యూహెచ్ఓ తెలియజేస్తున్నది. సంతానలేమి సమస్య ఉన్న వారిలో అత్యధికులు సరైన చికిత్సతో లేదా

## సంతానలేమి సంక్షోభంలో భారత దంపతులు!

జీవన విధానాల మార్పులతో సంతానం పొందవచ్చని తెలుసు కోవాలి. పేద దేశాల్లో ఏడాదికి 6.9 – 9.3 శాతం వరకు సంతానలేమి కేసులు బయట పడుతుండగా ఆఫ్రికన్ దేశాల్లో 9 శాతం జాంబియాలో, 11.8 శాతం కేసులు ఘనాలో, ఇథియోపియాలో 21.2 శాతం, నైజీరియాలో 30 శాతం వరకు వంధ్యత్వ నమోదు అవుతున్నాయి. ఆసియా, లాటిన్ అమెరికాల్లో 8 – 12 శాతం వరకు వంధ్యత్వ వ్యాప్తి కనిపిస్తున్నది. భిన్నత్వంలో ఏకత్వానికి చిరునామాగా నిలుస్తున్న భారతంలో సంతానలేమి కేసులు 15 శాతం వరకు ఉన్నట్లు గమనించారు. ఇక్కడ విభిన్న ఆచారాలు, పండుగలు, సంప్రదాయాలు, జీవన నాణ్యత (క్వాలిటీ ఆఫ్ లైఫ్), ప్రజారోగ్య సౌలభ్యం, వాతా వరణ కాలుష్యం, అవగాహన తక్కువగా ఉన్న గ్రామీణ గిరిజన తెగలతో ముడిపడి ఉన్న సంతానలేమి క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. శారీరక సమస్యలు, రుతుస్రావం, అంటువ్యాధులు, రుతుస్రావ శుభ్రత, జీవనశైలి అంశాలు, పెళ్లి వయస్సు, పిల్లల్ని కనడాన్ని సంవత్సరాల పాటు ఆలస్యం చేయడం , సాంఘీక ఆర్థిక పరిస్థితులు, వృత్తిపరమైన ప్రమాదకర వాతావరణాలు, ఒత్తడి, స్థూలకాయం లాంటి కారణాలను సవరించుకొనుట ద్వారా సంతానలేమి సమస్య నుంచి బయట పడవచ్చు. పట్టణాలతో పోల్చితే పల్లెల్లో ప్రాథమిక సంతానలేమి కేసులు తక్కువగా నమోదు అవుతున్నాయి. పట్టణ మహిళలు పెళ్లిళ్లు ఆలస్యంగా చేసుకోవడం, పెళ్లి తర్వాత పిల్లల్ని ఆలస్యంగా కనడం, ఒత్తిడితో కూడిన జీవనశైలి, స్థూలకాయం, అతిగా జంక్ ఫుడ్ తినడం, పొగత్రాగడం, ఆల్కహాల్ సేవ నం, మాదకద్రవ్యాల అలవాటు, పోషకాహార లోపం లాంటి కారణాలతో సంతాన లేమి క్రమంగా పెరుగుతున్నది. మహిళలో సక్రమమైన రుతుచక్రం, సాధారణ గర్భాశయం (యుటిరస్), సక్రమంగా పని చేసే అండాశయం (ఓవరి), ఫలోపి యన్ ట్యూబ్ తెరిచి ఉండడం, స్పెర్మ్ కౌంట్ సరిగ్గా ఉండడం, చురుకైన స్పెర్మ్స్ ఉండడం లాంటి అంశాలు సంతానం కలగడానికి దోహదపడుతాయి. సంతా నలేమి సమస్యలతో భారత యువ జంటలు మదనపడుతున్నారు. వంధ్యత్వం నేడు వ్యక్తిగత, ప్రజా సమస్యగా మారుతున్నది. ఈ సమస్యతో జంటలు మాన సికంగా ఒత్తిడికి గురి కావడం, సామాజిక కళంకం అనుభవిస్తున్నారు. ఒవేరియన్ నిల్వలు పడిపోవడం, పిసిఓడి, ఫలోపియన్ ట్యూబ్ మూసుకుపోవడం, గర్భాశయ సమస్యలు, దీర్ఘకాలం గర్భాశయ శోధం(సెర్విసైటిస్), పలు కారణాలతో లౌంగిక సంబంధాలకు దూరంగా ఉండడం లాంటి కారణాలు మహిళల సంతానలేమికి దారి తీస్తున్నాయి. సంతానలేమికి పురుషులు, స్త్రీలు సమాన బాధ్యతలను స్వీకరించాలి. మగ వారిలో 30 శాతం మందిలో స్పెర్మ్ కౌంట్ కారణంగా మహిళలు గర్భవతులు కావడం కష్టంగా ఉంటున్నది. సంతానం కలగని యెడల వెంటనే ఇన్ఫక్టిలిటీ స్పెషలిష్టును సంప్రదించి తగు వైద్య సూచనలను పాటిస్తూ సంతానం పొందవచ్చని గమనించాలి. పునరుత్పత్తి పరిశోధనల ఫలితంగా స్పెర్మ్‌లు/ఎగ్స్‌ను నిలువ ఉంచడం సులభం కావడంతో ఐవిఎఫ్ (ఇన్ విట్రో ఫర్టిలైజేషన్), ఎగ్ డొనేషన్, సర్రోగసీ, ఐయుఐ, ఎఫ్ఈటి లాంటి సంతానోత్పత్తి మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. నేడు సంతానలేమికి సరైన సమాధానంగా ఖరీదైన ఐవిఎఫ్ వైద్య కేంద్రాలు మన నగరాల్లో బారులు తీరుతున్నాయి. గత ఐదేళ్లలో 20 శాతం వరకు ఐవిఎఫ్ కేంద్రాలు/కేసులు పెరగడం గమనించగా, రానున్న ఐదేళ్లలో మరో 20 శాతం వరకు పెరగవచ్చని అంచనా. భారత్‌లో ఏడాదికి 3 లక్షల వరకు ఐవిఎఫ్ చికిత్సలు జరుగుతూ సంతానం పొందగలుగుతున్నారని తెలుస్తున్నది. అత్యంత సక్సస్ రేటుతో సంతాన భాగ్యం కలిగిస్తున్న ఐవిఎఫ్ ప్రక్రియ ప్రపంచ జంటలకు తక్కువ ఖర్చుతో సంతానం కలిగించే వరప్రదాయినిగా మారాలని కోరుకుందాం. పిల్లలు కలగని జంటలు వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరుతున్నారు. మన జీవన విధానాలు, అలవాట్లు, ఆరోగ్యకర వాతావరణాలను మార్చుకుంటూ సహజసిద్ధంగా ఆరోగ్యకర సంతానాలను పొందడానికి ప్రయత్నించడం ప్రధానమని తెలుసుకోవాలి.

# దక్షిణాది రాష్ట్రాలకు ఆర్ధిక అన్యాయం

■ కేంద్రం నుంచి న్యాయంగా రావాల్సిన నిధులందటంలేదని ఆరోపణ ■ ఏపీకీ అన్యాయం జరుగుతోందని అసెంబ్లీలో ప్రకటించిన సిఎం జగన్ ■ ప్రత్యేక దేశం కావాలని అడగటం తప్ప ఏం చేయలేమంటున్న కొందరు ఎంపీలు ■ కేంద్రం నిధుల కోసం నిత్యం పోరాటం చేయాల్సిన దుస్థితి ■ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసి ఉత్తరాదిని పెంచి పోషిస్తారా? ■ ఆర్ధిక సంఘాల సిఫారస్సులను పక్కకు పెడుతున్న కేంద్రం ■ టాక్స్‌లకు తగ్గట్టటుగా వాటాలు అందజేయని వైనం




**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

దేశం లో అమలవుతున్న పన్నుల విధానం గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ దీని ప్రకారం.. ఏ వస్తువుపైనైనా.. పన్నులు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి కేంద్ర, మరొకటి రాష్ట్ర ప్రభుత్వాల కు చేరే పన్నులు. వీటిలోనూ.. రాష్ట్ర వాటా పక్కన పెడితే.. కేంద్రం తీసుకునే పన్నుల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి ఉంటుంది. అది జనాభా లెక్కలు ), అదేసమయంలో ఆర్థిక సంఘాలు చేసే సిఫార్సులపై ఆధారపడి ఉంటుంది. జనాభా దామాషా పద్ధతి ప్రకారం.. కొన్నాళ్లు పన్నుల్లో వాటా ఇచ్చేందుకు కేంద్రం ప్రయత్నించింది. కానీ, రాష్ట్రాలు వద్దని నిరసన వ్యక్తం చేశాయి. దీంతో అప్పటి నుంచి అంటే.. 2016–17 నుంచి ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు పన్నుల్లో వాటా నిధులు ఇస్తున్నారు.

ఒకప్పుడు పన్నుల్లో వాటా ఎలా ఉన్నా.. కేంద్రం నుంచి ఇన్సెంటివ్స్ ఎక్కువగా వచ్చేవి. కానీ, వీటిని దాదా పు నిలుపుదల చేశారు. అప్పులు చేసుకునేదిశగానే రాష్ట్రాలను ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఎడా పెడా అప్పు లు పెరిగిపోయి.. దాదాపు ఈశాన్య రాష్ట్రాల నుంచి అతి పెద్ద రాష్ట్రాల వరకు కూడా గగ్గోలు పెడుతున్నాయి. ఫలితంగా కేంద్రం ఇచ్చే పన్నుల్లో వాటాలపై ఎక్కువగా ఆశలు పెట్టుకున్నాయి. ఆర్థిక సంఘాలు సిఫారసు చేసిన మేరకు .. తమ రాష్ట్రాల నుంచి తీసుకున్న పన్నుల్లో వాటాలను తమకు చెల్లించాలని పట్టుబడుతున్నాయి.

ఆర్థిక సంఘం చేసిన సిపారసుల మేరకు తాము రాష్ట్రాలకు పన్నుల్లో వాటా ఇస్తున్నామని.. కేంద్రం పదే పదే చెబుతోంది. ఒకప్పుడు ఇలా వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మరింత బలం పుంజుకునేందుకు ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా చేస్తున్నారు. ఉదాహరణకు అసోం , యూపీ , హరియాణ , గుజరాత్ వంటివి కీలకంగా ఉన్నాయి. కానీ, ఇక్కడ నుంచి వసూలు చేస్తున్న పన్నులకు.. ఆర్థిక సంఘాలు సిఫారసు చేస్తున్న పన్నుల్లో వాటాలకు సంబంధం లేకుండానే కేంద్రం నిధులు ఇచ్చేస్తోందన్నది దక్షిణాది రాష్ట్రాల ఆరోపణ.

దక్షిణాది రాష్ట్రాల్లో పన్నుల వాటా అంశం ఇప్పుడు కొత్తకాదు. ఇది దాదాపు ఏడెనిమిదేళ్లుగా సాగుతున్న యుద్ధమే. ఒక్క దక్షిణాది మాత్రమే కాదు.. పశ్చిమ బెంగాల్ నుంచి ఇదే తరహా డిమాండ్లు వినిపిస్తున్నా యి. తాజాగా ఏపీ సీఎం జగన్ కూడా.. అసెంబ్లీలో పన్నుల వాటా గురించి మాట్లాడుతూ.. 14వ ఆర్థిక సంఘం 35 శాతాం వాటా ఇవ్వాలని చెబితే.. కేంద్రం కేవలం 30 శాతమే ఇచ్చిందని, 15 వ ఆర్థిక సంఘం.. 28 శాతం వాటా ఇవ్వాలని చెబితే.. 22 శాతమే ఇచ్చారని గణాంకాలతో సహా వెల్లడించారు. అయినప్పటికీ.. సంక్షేమాన్ని ఆపకుండా ముందుకు సాగుతున్నట్టు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం పన్నుల్లో వాటాలను సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపిస్తూ.. దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ ప్రభుత్వాలు .. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనకు దిగాలని నిర్ణయించాయి. కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాలని.. ప్రధానంగా కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించి.. మంత్రులు, ముఖ్యమంత్రి, ఇతర నేతలను ఇప్పటికే ఢిల్లీకి తరలించింది. మరోవైపు.. కేరళలోని పినరయి విజయన్ సర్కారు కూడా.. ఇదే రీతిలో ఉద్యమానికి రెడీ అయింది. ఈ రెండు ప్రభుత్వాలకు తమిళనాడులోని డీఎంకే సర్కారు మద్దతు తెలిపింది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు.. అదనంగా వాటా ఇస్తున్న ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తున్నారని వారి వాదనగా ఉంది.

దక్షిణది ప్రజలు చెల్లిస్తున్న పన్నులు కష్ట సమయాల్లో ఆ ప్రజలకు ఉపయోగపడడం లేదన్నారు. బదులుగా ఆ డబ్బు ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్తున్నట్లు ఆరో పనలున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై కర్నాటక కాంగ్రెస్ ఎంపి డీకే సురేశ్ స్పందిస్తూ బడ్జెట్ లో దక్షిణ భారత దేశానికి రావాల్సిన నిధులను దారి మళ్లించి ఉత్తర భారతదేశానికి పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ భారతంపై హిందీ ప్రాంతం విధించిన పరిస్థితుల ఫలితంగా ప్రత్యేక దేశం అడగడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఇది వాస్తవం కూడా. పదిహేనో ఆర్థిక సంఘం "టెర్మ్స్ ఆఫ్ రికమెండేషన్స్"తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గగ్గోలు రేగింది. ఇప్పటి వరకు 1971 జనాభా లెక్కల ప్రకారం ఆర్థిక సంఘం నిధులు పంపిణి చేస్తూ వస్తోంది. ఈ సారి%ా% 2001 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నరేంద్రమోదీ ప్రభుత్వం సూచించింది. ఇదొక్కటే కాదు.. రాష్ట్రాలను నిర్వీర్యం చేసే మరికొన్ని ప్రతిపాదనలు ఆర్థిక సంఘానికి కేంద్రం సూచించిందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అందుకే కలసిపోరాటానికి సిద్ధమయ్యాయి. మొదటి సారి కేరళలో సమావేశం అయ్యారు. బీజేపీతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు మినహా.. మిగతా రాష్ట్రాలు ఈ సమావేశానికి హాజరయ్యాయి. అయితే ఈ సమస్య కేవలం దక్షిణాదిది కాదని%ా% మొత్తం బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు ఇబ్బందికరమని.. అప్పటి ఏపీ అర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు భావించి..అమరావతిలో పదకొండు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశాన్ని నిర్వహించారు. కొన్ని ఇబ్బందులున్నా.. తెలంగాణ, తమిళనాడు, ఒడిషా మినహా.. ఆతిధ్య రాష్ట్రంతో కలిసి ఎనిమిది రాష్ట్రాలు సమావేశానికి హాజరయ్యాయి. విశేషం ఏమిటంటే%ా% తమిళనాడు, ఒడిషాలు లేఖలు పంపాయి.

కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే ఇప్పటి వరకూ రాజ్యాంగబద్ద పదవుల్లో కూడా.. తన మాటలు వినేవారిని మాత్రమే నియమిస్తుంది. ఇప్పుడు ఈ సలహాదారుల కమిటీ ద్వారా కూడా.. ఈ "టెర్మ్స్ ఆఫ్ రికమండేషన్స్" మంచివే అనే నివేదికను ఇప్పించుకుని దానిపైనే ముందుకెళ్లే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే పోరు బాట పట్టిన రాష్ట్రాలు.. ఈ ప్రమాదాన్ని అంచనా వేసి.. పోరాటం కొనసాగించి.. విధివిధానాల్లో మార్పులు చేసుకోగలిగితేనే ప్రయోజనం . లేకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగిపోతుంది

పన్నుల కేటాయింపు విషయంలో కేంద్రంపై రాష్ట్రాలు చేస్తున్న ఆరోపణలను కేంద్రం తిప్పికొడుతోంది. తమకు ఎలాంటివివక్ష లేదని.. ఆర్థిక సంఘాలు చేస్తున్న సిఫారసుల మేరకు పన్నుల్లో వాటాలు ఇస్తున్నామని.. చెబుతోంది. బీజేపీయేతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలు విరివిగా ఉచిత పథకాలు ప్రకటించాయని, తద్వారా వాటిని అమలు చేయలేక.. తమపై నిందలు మోపుతున్నాయని అంటోంది.

# వాక్ స్వాతంత్ర్యం అంటే తిట్ల దండకమా?

■ అదే ఇతరులకు అర్థమయ్యే భాష అనుకుంటున్న నేతలు ■ మాటలు చెప్పినంత తేలికకాదు ఆచరించటం అన్నది తెలియదా? ■ అధికార, ప్రతిపక్షాల వారు మాట్లాడ వలసిన విషయాన్ని పక్కకు నెడుతున్న తీరు ■ దూషణ - భూషణలతోనే అన్ని పార్టీల పరస్పర మాటల యుద్ధం ■ బూతు నేతలకు పోలింగ్‌బూతులలో సమాధానం చెప్పాలని వెంకయ్యనాయుడు పిలుపు

**- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**




సృష్టిలో ఏ జీవరాశికి లేని వరం మనిషికి ఉంది.అదే ఇతరులకు అర్థమయ్యే భాష. మాట్లాడే వరం.ఈ మాటలు ఎదుటి వారిని నొప్పించ కుండా మాట్లాడాలి. ఎదుటి వారు అర్థం చేసుకోకుండా అదే పనిగా మాట్లాడుతూ, మొండి వాదనకు దిగుతూ ఉంటే, వారి పట్ల మౌనం వహించటం మంచిది.మౌనం కూడా భాషే గా! మౌనం అనేది ఎదుటి మనిషి పై నిరసనతెలిపే పదునైన ఆయుధం.కొన్ని సార్లు అనేక మాటలలో వ్యక్తం చేయలేని భావోద్రేకాలను సైతం మౌన వ్రతంతో కను చూపుతో వ్యక్తం చేయవచ్చు. పరుషంగా చెప్పవలసిన కఠినమైన సత్యాన్ని కూడా ప్రియంగా చెప్పాలని పెద్దలంటారు." "అల్పుడెప్పుడు పలుకు ఆడంబరము గాను... సజ్జనుండు పలుకు చల్లగాను" అనే చిన్న పద్యం మనం చిన్నప్పుడు చదువుకున్నదే. అది చిన్న పద్యమే కావచ్చు. కానీ, దాని భావాన్ని మనం జీవిత కాలమంతా... నానా యాతన పడుతూ కూడా సాధన చేయవలసిన గొప్ప విద్య. మాటలు చెప్పినంత తేలికకాదు ఆచరించటం. మనిషి సమాజంలో బతుకుతున్నప్పుడు అనునిత్యం ఎదు– రయ్యే సంఘర్షణాయుత సందర్భాలలో సైతం భావోద్రేకాలను అదుపులో ఉంచుకుని శాంతంగా ప్రవర్తించటం..ప్రియంగా సంభాషించటం నిజంగా" కత్తి మీద సామే" ఇక్కడ ఈ ప్రస్తావన ఎందు కంటే... నిన్న మన మాజీ భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు పద్మపురస్కార గ్రహీతలకు చేసిన పౌర సన్మాన సభలో అనేక మంచి విషయాలు చప్పారు. ఈ మాటల విలువల గురించి సభలో చెప్పారు.శాసన సభల్లోనూ,బయటా ప్రజా జీవితంలో ఉండే నాయకులు ఆచితూచి మాట్లాడాలనీ చెప్పారు. ఇప్పుడు ప్రతి చోటా అధికార, ప్రతిపక్షాల వారు మాట్లాడ వలసిన విషయాన్ని వదిలేసి,అనవసరపు మాటలు మాట్లాడుతూ రాయలేని విధంగా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని చెప్పారు.ఇది నిజంగా శోచనీయం.మన వెనుకటితరం ప్రజా ప్రతినిధులు శాసన సభల్లో మాట్లేడేటప్పుడు విషయ ప్రధానంగా మాట్లాడేవారు.గణాంక వివరాలతో, బలంగా తమ వాదన వినిపించేవారు. మాట్లాడవలసిన విషయంపై 'హోం వర్క్' చేసి సభకు వచ్చే వారు.చెప్పవలసిన విషయాన్ని సూటిగా,స్పష్టంగా ఆసక్తి దాయకంగా చెప్పేవారు. వారిమాటల్లో పొదుపు,అదుపు ఉండేది. విషయం ఏదైనా వినసొంపుగా 'నస' లేకుండా ప్రసంగిం చటం ఒక కళ. వారు ఉపన్యాస కళలో మంచి 'తర్ఫీతు' పొందారు. జనరంజకంగా ప్రసంగిచేవారు. చట్ట సభల్లో వారు మాట్లాడేటప్పుడు అధికార ప్రతిపక్షం పరస్పరం చలోక్తులతో,సరస సంభాషణలతో, సున్నిత వ్యంగ్యంతో తమ వాదనలను వినిపించే వారు. ముఖ్యంగా గౌతు లచ్చన్న,వావిలాల గోపాల కృష్ణయ్య,పుచ్చలపల్లి సుందరయ్య,చంద్ర రాజేశ్వరావు, వెంక్యనాయుడు మొదలైన పెద్దలు ఈ విషయంలో మంచి మార్గదర్శనం చూపించారు.కేంద్రంలో కూడా పార్లమెంట్ లో వాజపాయ్,పిలుమోడి , ఇంద్రజిత్ గుప్త,జార్జిఫెర్నాడేజ్ ,సుష్మా స్వరాజ్ మొదలైన అనేక వక్తలు ఉండే వారు. వారు పార్టీలకు అతీతంగా, స్నేహ భావంతో, పరస్పర గౌరవంతో, సభా మర్యాదను,నియమాలను, సంప్రదా యాలను పాటిస్తూ...అద్భుతంగా ప్రసింగిచేవారు. ఇప్పుడు శాసన సభలలోనూ,బయటా, బహిరంగ సభల్లోనూ నాయకులు తిట్ల పురాణంతోనే సంభాషణ మొదలౌతుంది.ఎక్కడ చూసినా వ్యక్తిగత దూషణలే వినిపిస్తాయి.చట్ట సభల్లో కూడా "నువ్వెంత? అంటే, నువ్వెంత ?" అనేవరకు పోయింది. సభలో లేని కుటుంబ సభ్యులను,వారి వ్యక్తిగత జీవితాలను తవ్వితీసూ దూషణ పర్వం మొదలైంది. చెప్పలు చూపిస్తూ ముఖ్యమంత్రిని నింధించే స్థాయికి యువ నాయకులు తయారయ్యారు.సభా గౌరవం, విలువలు ధారుణంగా పడిపోయాయి.అలాగే ముఖ్యమంత్రి కూడా తన స్థాయి మరచి మాజీముఖ్యమంత్రిపై మాటలు తూలటం ఎవరికీ మంచిది కాదు.ఆ సీటు గౌరవం కాపాడాలి.ఒకరిని చూసి మరొకరు రెచ్చి పోవడం మంచిది కాదు. నేడు మనం ఉన్నది డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో అని మరచి పోరాదు.ప్రతి మాట, కదలిక రికార్డు అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఆవిషయం చిలువలు పలువలు చేరి చిన్న విషయం కూడా 'రచ్చ రచ్చ' అవుతుంది. సీనియర్ శాసన సభ సభ్యులు,మంత్రులు నూతనంగాఎన్నికై శాసన సభ్యులుగా వచ్చిన వారికి తమ మంచి నడవడిక ద్వారా విలువలు, శిక్షణ, నడవడి ఇవ్వాలి.తిరిగి పూర్వ వైభవంతో మన శాసన సభలు,పార్టీ అంతర్గత సభలు,భహిరంగ సభలు గౌరవ పదంగా మంచి ఉపన్యాసాలతో, సంయమనంతో, మంచి భాషతో లోతైన అవగాహనతో,పార్టీ సిద్ధాంతాల పూనికతో,అర్థవంతమైన విమర్శలతో పరిధి దాటకుండా వారి ప్రవర్తన ఉండాలని ఆశిద్ధాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రాష్ట్ర పాలనలో సీఎం రేవంత్

■ మంత్రివర్గ విస్తరణ నుండి మొదలు సీఎం పిఆర్ఓ ల వరకు మార్పు ■ బదిలీలు, నియామకాల అన్నింటా సమతూకం ■ గత ప్రభుత్వానికి భిన్నంగా నియామకాలు ■ దామాషా ప్రకారం పదవులను నింపే ప్రయత్నం ■ సమీక్షల్లో వ్యూహరచన, బహిరంగ సభల్లో ప్రతిపక్షాలపై విమర్శలు ■ ప్రజలు ఆకట్టుకునేందుకు యత్నం ■ గత ప్రభుత్వానికి భిన్నంగా రేవంత్ సర్కార్ పాలన



**అవధూత రవీంద్ర**
**తెలంగాణ బ్యూరో - 091 77994 57144**

(నిన్నటి సంచికలో)

(నిన్నటి సంచిక తరువాయి) ఇక రాష్ట్రంలోనే కీలకమైన సింగరేణి సంస్థకు సీఎండీగా లంబాడా జాతిబిడ్డకు అవకాశం కల్పించారు. బలరాం నాయక్‌ను ఆ సంస్థకు సీఎండీగా అపాయింట్ చేశారు. గతంలో ఓ అధికారిని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు కొనసాగించింది.

ఇక స్టేట్ హెల్త్ డైరెక్టర్‌గా రవీంద్రనాయక్, సీఎం చీఫ్ పిఆర్ఓ గా అయోధ్య రెడ్డి, పీఆర్వోలుగా శ్రీనివాస్‌గౌడ్, కమ్మ సామాజికవర్గానికి చెందిన విజయ్‌కుమార్, రజక కులానికి చెందిన శ్రీధర్‌ను సీఎం రేవంత్ రెడ్డి తన పీఆర్వోలుగా నియమించుకున్నారు. మరోవైపు టీఎస్పీఎస్సీ సభ్యుల ఎంపికలోనూ సీఎం రేవంత్ రెడ్డి ఎంతో జాగ్రత్తలు తీసుకున్నారు. పాల్వాయి రజనీ ఎస్సీ, యాదయ్య బీసీ కురుమ, అనితా రాజేంద్రన్ బీసీ గౌడ్, రామ్మోహన్ ఎస్టీ, అమీ–రుల్లాఖాన్‌ను అపాయింట్ చేశారు. ఇటీవల భర్తీ అయిన నలుగురు ఎమ్మెల్సీల్లో ముగ్గురు వివిధ సామాజికవర్గాలకు చెందినవారే. అమీర్ అలీఖాన్, మహేశ్ కుమార్‌గౌడ్‌తో పాటు వెలమ సామాజికవర్గానికి చెందిన బల్మూరి వెంకట్‌ను ఎమ్మెల్సీలుగా చేసింది కాంగ్రెస్ పార్టీ. అంతేకాదు సలహాదారుల నియమాకాల్లోనూ సమతూకం పాటించింది. దళితుడైన మల్లు రవి, మైనార్టీ అయిన షబ్బీర్ అలీ, బ్రాహ్మిణ్ అయిన వేణుగోపాలరావును రేవంత్ సర్కార్ సలహాదారులుగా నియమించుకుంది. హైకోర్టు పీపీగా దళిత సామాజికవర్గానికి చెందిన పల్లె నాగేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. అడిషినల్ పీపీలుగా బీసీ సామాజికవర్గాలకు అవకాశం ఇచ్చింది. సుప్రీంకోర్టులో ప్రభుత్వ పీపీగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన శ్రవణ్‌ను నియమించింది. గతంలో హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దళితుడిని నియమించిన చరిత్ర లేదు. రేవంత్ రెడ్డి సర్కార్ దళితుడిని నియమించడం ద్వారా ఆ సామాజిక వర్గంలో ప్రభుత్వానికి మంచి మైలేజ్ వచ్చింది అంతేకాదు ప్రజా యుద్ధ నౌక, తెలంగాణ ఉద్యమ కారుడు దళితుడు అయిన గద్దర్ పేరుతో అవార్డ్స్ ఇవ్వడంపై కూడా ప్రభుత్వంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. అంతేకాదు.. కళాకారులకు గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తామని ప్రకటించి సీఎం రేవంత్‌రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. గద్దర్ పేరుతో యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేస్తామని దమ్మున్న సర్కార్ ఇది అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. మంత్రివర్గ విస్తరణ ఇంకా కొన్ని శాఖలు ఉన్న తరుణంలో మైనార్టీ, దళిత, బీసీ వర్గాలకు మరికొన్ని పదవులు ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతుండగా పరిపాలనలో మాత్రం రేవంత్ మార్కు రాజకీయం కొనసాగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# యాక్సిస్ ఎస్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ ఇండెక్స్ ఫండ్ విడుదల

AXIS MUTUAL FUND

హైదరాబాద్ : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, తమ కొత్త ఫండ్ ఆఫర్ – యాక్సిస్ ఎస్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ ఇండెక్స్ ఫండ్ (యాక్సిస్ ఎస్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ టిఆర్ఐ ని ట్రాక్ చేసే ఓపెన్-ఎండ్ ఇండెక్స్ ఫండ్ ) ను విడుదల చేసింది. ఈ ఫండ్ని కార్తీక్ కుమార్ (ఫండ్ మేనేజర్) మరియు శ్రీ ఆశిష్ నాయక్ (ఫండ్ మేనేజర్) నిర్వహిస్తారు
యాక్సిస్ ఏఎంసి ఎండి సీఈఓ బి గోప్కుమార్ మాట్లాడుతూ, నేటి పెట్టుబడిదారుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా పెట్టుబడి ఎంపికను అందించాల్సిన అవసరాన్ని మేము గుర్తించాము. యాక్సిస్ ఎస్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ ఇండెక్స్ ఫండ్ని విడుదల చేయటం , విభిన్నమైన పెట్టుబడి పరిష్కారాలను అందించే విస్తృతమైన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. మార్కెట్ వృద్ధి కథనంలో పాల్గొనడానికి తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాన్ని అందించడం ఈ ఫండ్ లక్ష్యం... అని అన్నారు.

యాక్సిస్ ఏఎంసి చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ యాక్సిస్ ఎస్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ ఇండెక్స్ ఫండ్ను ప్రారంభించడంతో, పెట్టుబడిదారులకు సంపద సృష్టి అవకాశాలను అందించడానికి విస్తృత మార్కెట్ జ్ఞానంపై ఆధారపడే తక్కువ ఘర్షణ పెట్టుబడి వ్యూహాన్ని రూపొందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము... అని అన్నారు.

## హైదరాబాద్‌లో బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్



ఫిబ్రవరి 10న జమూన్, జూబ్లీహిల్స్లో హద్దులు దాటి ఫ్యాషన్ అనుభవాలను పునర్నిర్వచించే అవాంట్-గార్డ్ షోకేస్, జూబ్లీహిల్స్లోని జామున్లో ఫిబ్రవరి 10న రన్వే దాటి ఫ్యాషన్ అనుభవా లను పునర్నిర్వచించే అవాంట్-గార్డ్ షోకేస్ యువ మిలీనియల్స్ కోసం ఫ్యాషన్ అనుభవాలను పునర్నిర్వ చిస్తూ, బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ ఎన్ఎక్స్ట్ 2024 ప్రత్యేక స్టార్-స్టడెడ్ సాయంత్రంతో హైదరాబాద్కు చేరుకోవడానికి సిద్ధంగా ఉంది. ప్రఖ్యాత డిజైనర్ జె. జె. వాలయా ప్రధాన వేదికగా నిలిచారు, మనోహరమైన జిమ్ సర్భ్ మరియు అద్భుతమైన మృణాల్ ఠాకూర్తో కూడిన ఫ్యాషన్ షోకేస్ను షోస్టాపర్లుగా ప్రదర్శించారు. వాండర్లక్స్, గ్లోస్ గ్లామ్, మరియు ఇంటర్గ్లామాటిక్ ఆఫ్ ఫ్యాషన్ ఎన్ఎక్స్ట్ 2024 మరియు ఫ్యాషన్ యొక్క కొత్త ముఖం యొక్క సంగ్రహావలోకనం అందించే విలక్షణమైన థీమ్ల నుండి ప్రభావాలను అల్లిన ఒక ప్రత్యేకమైన సేకరణను షోకేస్ ఆవిష్కరిస్తుంది.
ఫ్యాషన్ ఎన్ఎక్స్ట్ స్పాట్లైట్, ఎఫ్డిసిఐ ఆధారితం అనే వినూత్న విభాగం యొక్క ప్రత్యేక ప్రివ్యూను కూడా ప్రదర్శిస్తుంది. ఇది 2024 ఎడిషన్ యొక్క విభిన్న థీమ్లకు వారి వివరణను సూచించే 9 మంది ప్రముఖ డిజైనర్లు ప్రముఖ ఫ్యాషన్ ఇన్ఫ్లుయెన్సర్లచే రూపొందించబడిన డిజైన్లను కలిగి ఉన్న అభివృద్ధి చెందుతున్న ట్రెండ్ల ఆకర్షణీయమైన ప్రదర్శన.

## కలసి పనిచేయనున్న
## మరెంగో ఆసియా హాస్పిటల్స్ - క్యూఏఐ



అహ్మదాబాద్ : మరెంగో సిమ్స్ హాస్పిటల్, అహ్మదాబాద్ లో స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాలిటి పేషెంట్ సేఫ్టీ ఇన్ స్ట్రోక్ కేర్ స్థాపించుటకు మరెంగో ఆసియా హాస్పిటల్స్ మరియు ది క్వాలిటి అండ్ అక్రెడిటేషన్ ఇన్స్టిట్యూట్ (క్యూఏఐ) చేతులు కలిపాయి. రాష్ట్రము మరియు ప్రాంతములో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలపరచడముపై దృష్టి కేంద్రీకరిస్తూ, స్ట్రోక్ సంరక్షణ చికిత్సను మెరుగు పరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ భాగస్వామ్యానికి మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎంఓయూ) ను డా. రాజీవ్ సింఘాల్, మేనేజింగ్ డైరెక్టర్ గ్రూప్ సీఈఓ ఆఫ్ మరెంగో ఆసియా హాస్పిటల్స్ మరియు డా. బి కే రాణా, చీఫ్ ఎక్సిక్యూటివ్ అధికారి, క్వాలిటి అక్రెడిటేషన్ ఇన్స్టిట్యూషన్ (క్యూఏఐ) ప్రారంభించారు.
డా. రాజీవ్ సింఘాల్, మేనేజింగ్ డైరెక్టర్ గ్రూప్ సీఈఓ, మరెంగో ఆసియా హాస్పిటల్స్, ఇలా అన్నారు, స్ట్రోక్ నిర్వహణ యొక్క కీలకమైన రంగములో, శ్రేష్ఠత యొక్క సాధన ఒక అంకితమైన బాధ్యత. మరెంగో సిమ్స్ హాస్పిటల్ వద్ద న్యూరోసైన్సెస్ లో ఆధునిక సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ నిరంతరం స్ట్రోక్ నిర్వహణలో అసమానమైన రోగి సంరక్షణను అందిస్తూ వచ్చింది. స్ట్రోక్ సంరక్షణ చికిత్సను పెంచటానికి ఈ ఆసుపత్రి గుజరాత్ మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న న్యూరాలజిస్టు కొరకు స్ట్రోకాలజిస్ట్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ భాగస్వామ్యము ద్వారా, ఒక హబ్ స్పోక్ మాడల్ ను స్థాపించడం, తద్వారా ఆధునిక స్ట్రోక్ కేంద్రాలు మరియు ప్రాథమిక స్ట్రోక్ కేంద్రాలను ఏర్పాటు చేయడం మా ఉద్దేశము. క్లినికల్ మేనేజ్మెంట్ ఆఫ్ స్ట్రోక్ పేషెంట్స్ లో శిక్షణను అందించడము మరియు అక్రెడిటేషన్ ప్రమాణాల తో అంకితభావాన్ని నిర్ధారిస్తించడము ద్వారా ఈ కేంద్రాలలో స్ట్రోక్ బృందాల సామర్థ్యాన్ని నిర్మించడము లో మేము క్రియాశీలకంగా నిమగ్నం అయ్యాము. స్ట్రోక్ యొక్క ప్రభావాన్ని తగ్గించుటకు ఇది గోల్డెన్ అవర్‌లో స్ట్రోక్- బాధిత రోగులకు సరైన చికిత్స అందించ బడిందని నిర్ధారిస్తుంది, ఎందుకంటే ప్రతి జీవితము విలువైనది, ప్రతి నిమిషం ముఖ్యమైనదన్నారు.

## సీతారాం జిందాల్‌కు పద్మభూషణ్



దాతృత్వం మరియు ఆరోగ్య సంరక్షణ రంగాలలో విశిష్ట వ్యక్తి అయిన డాక్టర్ సీతారాం జిందాల్కు ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం లభించింది. అతని అసమానమైన దాతృత్వ ప్రయత్నాలలో, ముఖ్యంగా నేచర్క్యూర్ రంగంలో ఆయన అందించిన ముఖ్యమైన తోడ్పాటుకు ఈ ప్రశంసలు ఆపాదించబడ్డాయి. డ్రగ్లెస్ థెరపీకి డా. జిందాల్ చేసిన అద్భుతమైన కృషి మరియు జిందాల్ నేచర్క్యూర్ ఇన్స్టిట్యూట్ స్థాపన అతనికి ఈ గౌరవప్రదమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. డాక్టర్ జిందాల్ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలు ఔషధ రహిత వైద్య రంగాన్ని గణనీయంగా ప్రభావితం చేశాయి. ఉబ్బసం, మధుమేహం, రక్తపోటు, కీళ్ళనొప్పులు మరియు కొన్ని రకాల క్యాన్సర్ కేసులతో సహా వివిధ వ్యాధుల చికిత్సలో ప్రత్యేకత కలిగిన ప్రపంచ-స్థాయి సదుపాయంగా జెఎన్ఐని ఆయన తీర్చిదిద్దారు. 550 పడకలను కలిగి ఉన్న ఈ సంస్థ, తమ ఆరోగ్య సమస్యల కోసం ఔషధ రహిత ప్రత్యామ్నాయాలను కోరుకునే వారికి ఆశాజ్యోతిగా మారింది. జెఎన్ఐతో పాటుగా, డాక్టర్ జిందాల్ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు, ఇందులో అల్లోపతి ఆసుపత్రులు, పాఠశాలలు మరియు కళాశాలల స్థాపన, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ మరియు విద్య కోసం గ్రామాలను దత్తత తీసుకోవడం, వివిధ ఎన్జిఓలకు మద్దతు అందించటం ఉన్నాయి. అతని దార్శనిక నాయకత్వానికి మరియు అపారమైన సహకారానికి గుర్తింపుగా, డాక్టర్ జిందాల్ మాజీ ప్రధానులు అటల్ బిహారీ వాజ్పేయి, చంద్రశేఖర్, ఐకె. గుజ్రాల్, హెచ్.డి. దేవెగౌడ, ఉప ప్రధాని దేవీలాల్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డేతో సహా ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్నారు. డా. సీతారాం జిందాల్ జీవితం మరియు పని, వ్యాపార విజయం మరియు మానవాళికి కారుణ్య సేవ యొక్క సామరస్య సమ్మేళనాన్ని సూచిస్తుంది. నేచర్క్యూర్ మరియు దాతృత్వం పట్ల అతని అంకితభావం ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక సంస్కరణల ప్రకృతి దృశ్యంపై చెరగని ముద్ర వేసింది, తద్వారా ఆయనను పద్మభూషణ్కు అర్హులుగా మార్చింది.

# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్గా ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్లో లాభాల స్వీకరణకు మదుపరులు మొగ్గుచూపడమే ఇందుకు కారణం. ఉదయం 72,548.50 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 72,186.09) సెన్సెక్స్ లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,938.22 - 72,559.21 పాయింట్ల మధ్య చలించింది. చివరికి 34.09 పాయింట్ల నష్టంతో 72,152 వద్ద ముగిసింది. నిఫ్టీ 1 పాయింట్ లాభపడి 21,930.50 వద్ద స్థిరపడింది.
సెన్సెక్స్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జేఎస్డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.96గా ఉంది. జపాన్ నిక్కీ మినహా



మిగిలిన ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.04 డాలర్లు, ఔన్సు బంగారం ధర 2050.60 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ఇతర విషయాలు**

టాటా గ్రూప్నకు చెందిన టీఆర్ఎఫ్ షేర్లు ఇవాళ 20 శాతం వద్ద అప్పర్ సర్క్యూట్ను తాకాయి. టాటా స్టీల్లో విలీన ప్రతిపాదనను రద్దు చేసుకున్నట్లు ఆ కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్లో పేర్కొనడంతో షేర్లు రాణించాయి. ఎన్ఎస్ఈ కంపెనీ షేరు 19.99 శాతం లాభంతో రూ.327.0 వద్ద ముగిసింది.
పేటీఎం షేర్లు వరుసగా రెండో రోజూ రాణించాయి. మంగళవారం 3 శాతం మేర రాణించిన కంపెనీ షేరు.. బుధవారం మరో 10 శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్ను తాకి రూ.496.25 వద్ద మగిసింది. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్తో పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈఓ విజయ్శేఖర్ శర్మ భేటీ అవడం ఇందుకు నేపథ్యం.
ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంక్ బోర్డు ఫిబ్రవరి 26న భేటీ కానుంది. ఈ భేటీలో ఈక్విటీ షేర్ల విభజనపై (స్ప్లిట్) నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనకు బోర్డు ఆమోదం లభిస్తే బ్యాంక్కు ఇదే తొలి స్టాక్ స్ప్లిట్ అవుతుంది.
ఎల్ అండ్ టి కంపెనీ తన పవర్ ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ బిజినెస్కు సంబంధించి భారత్, మిడిల్ ఈస్ట్ రెండింటిలోనూ ప్లాంట్స్ నిర్మాణం, డిస్ట్రిబ్యూషన్ సేవలను అందించడానికి ఆర్డర్స్ పొందినట్లు ఆ కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్లో తెలిపింది. ఈ ఆర్డర్స్ రూ.2,500 కోట్ల నుంచి రూ.5,000 కోట్ల మధ్య పెద్ద ఆర్డర్స్ కేటగిరీలోకి వస్తాయి.

# సామ్‌సంగ్ గెలాక్సీ ఎక్స్ కవర్7



గురుగ్రామ్ .. దేశవు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్ ఈరోజు తన మొట్టమొదటి ఎంటర్ప్రైజ్ ఫోకస్డ్ స్మార్ట్ ఫోన్ - గెలాక్సీ ఎక్స్ కవర్ 7 ని మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఇది దృఢంగా ఉంటుంది, అసాధారణమైన వినియోగాన్ని అందిస్తుంది. గెలాక్సీ ఎక్స్ కవర్ 7, విపరీతమైన పరిస్థితులను తట్టుకునేలా రూపొందించబడింది, నిపుణుల జీవితాలను సులభతరం చేయడం, వేగవంతమైన కనెక్టివిటీ, తిరుగులేని కొనసాగింపును అందిస్తుంది. బాహ్య కారకాల వల్ల కలిగే అంతరాయా లను తగ్గిస్తుంది. వారు వేగంగా, తెలివిగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఉత్పత్తుల ద్వారా మా వినియోగదారులకు సౌలభ్యం మరియు మన్నికను అందించడమే సామ్సంగ్ లో మా లక్ష్యం. మేం గెలాక్సీ ఎక్స్ కవర్ 7 సిరీస్ని గెలాక్సీ ఎక్స్ కవర్ 7 ఎంటర్ప్రైజ్ ఎడిషన్, స్టాండర్డ్ ఎడిషన్ అ నే రెండు వేరియంట్లలో పరిచయం చేశాం. ఈ రెండు పరికరాలు కూడా అత్యాధునిక సాంకేతికతలతో రూపొం దించబడ్డాయి, అవి అత్యంత శక్తివంతంగా ఉంటాయి. కఠినమైన వాతావరణ పరిస్థితులకు తట్టుకోగలవు. అని సామ్సంగ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఆకాష్ సక్సేనా అన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
మల్కాజిగిరి సర్కిల్ - 28
కొటేషన్ నోటీస్
నిట్ నెం.14/EE-28/SBZ/GHMC/2023-24, తేది: 06-02-2024
పని పేరు: ఫర్నిచర్ వర్క్స్. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం : 07-02-2024 మ॥ 2.00 గం॥లకు. బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 10-02-2024 మ॥ 2.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC
DIPR.RO.No.-PP/CL/Advt/1/2023-24 , Dt : 19-02-2024

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 78/2023-24/ABD/DB/NIT/1080 తేది: 06-02-2024
హైదరాబాద్‌లోని హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ MS-III బ్లాక్‌లో 7 పనులకు అర్హులైన నమోదిత కాంట్రాక్టర్ల నుండి T.S.L.అసెంబ్లీ కింద మంజూరైన సచివాలయ గ్రాంట్లు రూ.81,82,000/- అంచనా వ్యయంతో ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. అంశాల వివరణ ECV, పత్రాల క్రింద EMD లభ్యత, ముఖ్యమైన తేదీల టెండర్ షరతులు టెండర్ యొక్క అర్హత మరియు అన్ని ఇతర వివరాలు 06-02-2024 నుండి http://tender.telangana.gov.inలో అందుబాటులో ఉంటాయి
DIPR.RO.No.2643-DP/CL/Advt/1/2023-24, Dt : 07-02 -2024

# యమహా సరికొత్త క్రోమ్ కలర్ స్కీమ్‌లో ఎఫ్జెడ్-ఎక్స్

ఇండియా యమహా మోటార్ 'ది కాల్ ఆఫ ది బ్లూ' బ్రాండ్ ప్రచారానికి అనుగుణంగా,ఎఫ్జెడ్-ఎక్స్ ని అద్భుతమైన క్రోమ్ కలర్ స్కీమ్లో పరిచయం చేసింది, ఇది లైనప్ యొక్క స్టైల్ కోటీన్ను ఎలివేట్ చేసింది. ఈ ఇటీవలి పరిచయం దాని ఉత్పత్తి శ్రేణిని రిఫ్రెష్గా మరియు సమకాలీనంగా ఉంచడంలో యమహా యొక్క అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది, ఇది దాని కస్టమర్ బేస్, ముఖ్యంగా శక్తివంతమైన యువ కొనుగోలుదారుల యొక్క డైనమిక్ ప్రాధాన్యతలతో ప్రతిధ్వనిస్తుంది. క్రోమ్ కలర్ స్కీమ్ దాని అద్భుతమైన ముగింపుతో కలకాలం సొగసును వెదజల్లుతుంది. యమహా ప్రసిద్ధి చెందిన ఎఫ్జెడ్-ఎక్స్ బలమైన పనితీరు - అత్యాధునిక సాంకేతికతను ఈ వేరియంట్ కలిగి ఉంది. కొత్త కలర్ జోడింపు కస్టమర్లకు స్టైల్ మరియు పెర్ఫార్మెన్స్ రెండింటినీ మిళితం చేస్తుంది. ఎఫ్జెడ్-ఎక్స్ రూ 1,39,700 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ధరలో అందుబాటులో ఉంది. వేరియంట్



కోసం మొదటి 100 ఆన్లైన్ బుకింగ్లకు వాహనం డెలివరీ అయినప్పుడు క్యాసియో జి-షాక్ వాచ్ లభిస్తుంది.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన
Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427
దిగువ శాఖలనుండి 31.03.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.06.2023 and MSGB, SME Suvarna & EMI due up to 31.12.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 16.02.2024, 17.02.2024 & 19.02.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**Auction Date: 16.02.2024 - ANANDBAGH:** 2040000049, 204000005, 204000021, 204000027, 204000037, 204000038, F4351, F4356, F7129, F7567, F7638, F7658, F7689, F7742, F7803, F7831, F7836, F7842, F7849, F7852, F7855, F7869, F7874, F7886, F7894, F7904, F7905, F7906, F7925, F7926, F7929, F7933, F7945, F7946, F7947, F7965, F7966, F7968, F7969, F7979, F7980, F7982, F7986, F7990, F7996, F7997, F7998, F7999, F8016, F8024, F8034, F8037, F8039, F8052, F8088, F8130, F8168, F8229. **BALANAGAR:** F21769, F21819, F21897, F21921, F21962, F21963, F21977, F21982, F21983, F21985, F22016, F22025, F22030, F22036, F22054, F22061, F22064, F22065, F22067, F22068, F22073, F22086, F22087, F22088, F22089, F22090, F22102, F22104, F22105, F22106, F22113, F22122, F22143, F22145, F22146, F22150, F22151, F22153, F22167, F22170, F22174, F22182, F22184, F22324, F22355. **BHAVANI NAGAR-KAPRA:** 1186000101, 118600038, F10790, F10814, F10857, F10858, F10859, F10869, F10899, F10911, F10912, F10913, F10922, F10929, F11048, F11054, F11063, F11105, F11147, F11149, F11150, F11159, F11162, F11165, F11168, F11169, F11190, F11192, F11206, F11207, F11215, F11218, F11234, F11235, F11239, F11240, F11242, F11256, F11257, F11381. **HYDERABAD-ANAND NAGAR:** 365700009, F12833, F12951, F13093, F13136, F13161, F13168, F13235, F13298, F13335, F13358, F13380, F13385, F13390, F13394, F13395, F13396, F13398, F13409, F13452, F13533, F13595, F13610, F13632, F13681, F13748, F13754, F13765, F13768, F13776, F13777, F13778, F13782, F13798, F13808, F13826, F13827, F13828, F13832, F13836, F13881, F13883, F13885, F13901, F13914, F13937, F13940, F13945, F13957, F13959, F13963, F13964, F13968, F13975, F13982, F14010, F14015, F14018, F14028, F14030, F14034, F14038, F14039, F14044, F14045, F14060, F14065, F14070, F14072, F14077, F14078, F14084, F14095, F14098, F14107, F14110, F14118, F14137, F14139, F14150, F14166, F14171, F14183, F14193, F14198, F14201, F14206, F14210, F14212, F14214, F14216. **HYDERABAD-DOVETON ROAD:** F11199, F11994, F11995, F12005, F12013, F12024, F12033, F12108, F12115, F12135, F12146, F12185, F12215, F12235, F12238, F12358, F12362, F12394, F12409, F12411, F12440, F12460, F12483, F12485, F12500, F12509, F12510, F12515, F12517, F12522, F12527, F12534, F12535, F12545, F12564, F12565, F12577, F12578, F12587, F12588, F12591, F12592, F12607, F12611, F12620, F12632, F12637, F12639, F12646, F12652, F12653, F12660, F12661, F12671, F12673, F12677, F12679, F12694, F12702, F12710, F12714, F12720, F12723, F12724, F12736, F12759, F12760, F12772, F12777, F12783, F13008, F13014, F13018, F13041, F13047, F13051, F13091, F13095, F13097, F13105, F13107. **KUKATPALLY-BHAGYANAGAR:** 3238000100, 3238000101, 3238000239, F11966, F14181, F14184, F14300, F14544, F14611, F14622, F14810, F14815, F14820, F14911, F14943, F14958, F14978, F14985, F15000, F15020, F15032, F15042, F15069, F15072, F15075, F15091, F15142, F15149, F15180, F15182, F15185, F15192, F15205, F15206, F15216, F15225, F15239, F15250, F15266, F15273, F15278, F15287, F15298, F15324, F15349, F15365, F15381, F15397, F15402, F15448, F15473, F15477, F15484, F15509, F15511, F15523, F15535, F15543, F15544, F15553, F15581, F15595, F15598, F15602, F15604, F15607, F15613, F15629, F15633, F15634, F15648, F15649, F15650, F15652, F15659, F15668, F15707, F15708, F15710, F15715, F15725, F15730, F15734, F15742, F15747, F15748, F15749, F15754, F15757, F15769, F15771, F15778, F15779, F15788, F15789, F15790, F15791, F15792, F15793, F15802, F15809, F15812, F15813, F15823, F15826, F15832, F15838, F15841, F15845, F15852, F15853, F15861, F15866, F15880, F15881, F15889, F15890, F15896, F15898, F15899, F15900, F15904, F15910, F15923, F15935, F15947, F15952, F15955, F15958, F15962, F15978, F15980, F15991, F15992, F15993, F15994, F15996, F16048, F16244, F16265. **KUKATPALLY-WESTERN HILLS:** 3500000043, 3500000083, F12065, F12234, F12235, F12268, F12305, F12318, F12351, F12356, F12388, F12391, F12395, F12401, F12419, F12433, F12436, F12489, F12512, F12515, F12550, F12562, F12627, F12628, F12631, F12637, F12654, F12670, F12675, F12682, F12688, F12698, F12722, F12727, F12747, F12748, F12752, F12753, F12754, F12760, F12777, F12782, F12810, F12811, F12820, F12821, F12858, F12864, F12867, F12868, F12870, F12871, F12874, F12878, F12883, F12886, F12887, F12889, F12891, F12899, F12906, F12917, F12924, F12929, F12933, F12934, F12937, F12940, F12943, F12944, F12955, F12961, F12968, F12969, F12970, F12973, F12975, F12979, F12987, F12990, F12998, F13006, F13013, F13015, F13017, F13018, F13026, F13028, F13035, F13040, F13044, F13046, F13047, F13050, F13053, F13054, F13055, F13056, F13062, F13063, F13070, F13073, [illegible]
F10083, F10088, F10092, F10093, F10095, F10102, F10106, F10132, F10133, F10209, F10234, F10242, F10243, F10268, F10277, F10280, F10289, F10290, F10299, F10301, F10304, F10308, F10309, F10310, F10311, F10312, F10313, F10334, F10340, F10346, F10347, F10348, F10352, F10353, F10360, F10361, F10385, F10394, F10395, F10407, F10419, F10420, F10421, F10422, F10433, F10443, F10455, F10461, F10465, F10551, F10587, F10589, F10597, F10598, F10599, F10604, F10605, F10610, F10611, F10622, F10623, F10630, F10631, F10634, F10648, F10649, F10652, F10653, F10654, F10655, F10656, F8305, F9762, F9766, F9983. **GAJULARAMARAM:** F1445, F1501, F1504, F1512, F1602, F1606, F1608, F1657, F1660, F1665, F1679, F1682, F1688, F1691, F1695, F1696, F1698, F1703, F1706, F1707, F1715, F1716, F1719, F1733, F1738, F1740, F1751, F1759, F1765, F1776, F1785, F1786, F1791, F1799, F1803, F1805, F1810, F1812, F1819, F1824, F1828, F1836, F1840, F1845, F1852, F1856, F1867, F1896, F2072, F2109, F2110. **GHATKESAR:** 272100007, F10353, F10405, F10483, F10542, F10555, F10582, F10642, F10653, F10687, F10696, F10707, F10710, F10723, F10747, F10773, F10787, F10831, F10839, F10841, F10856, F10865, F10867, F10870, F10891, F10911, F10913, F10919, F10925, F10934, F10937, F10939, F10946, F10948, F10950, F10954, F10961, F10962, F10967, F10979, F11000, F11010, F11024, F11034, F11051, F11062, F11063, F11075, F11079, F11086, F11090, F11091, F11099, F11100, F11107, F11109, F11116, F11121, F11127, F11138, F11141, F11144, F11159, F11160, F11164, F11184, F11193, F11218, F11222, F11223, F11240, F11404, F11438, F11451, F11454, F11468, F11469, F11503, F11504, F11507, F11512, F11513, F11520, F11551, F11552, F5356, F5540, F6692, F8431, GKSR#114/T2-MG. **GUNDLAPOCHAMPALLY:** 4341000009, 4341000025, 4341000029, 434100006, 4341000070, 434100008, 4341000087, 4341000106, 4341000211, F1013, F721, F795, F819, F939, F965, F970, F977, F995. **MEDCHAL:** F14024, F16739, F16783, F17211, F17221, F17239, F17286, F17288, F17289, F17390, F17396, F17453, F17507, F17513, F17523, F17526, F17538, F17556, F17570, F17573, F17575, F17597, F17603, F17609, F17611, F17612, F17624, F17628, F17642, F17649, F17651, F17654, F17655, F17671, F17678, F17689, F17699, F17700, F17726, F17729, F17732, F17733, F17738, F17750, F17764, F17773, F17785, F17786, F17787, F17801, F17804, F17809, F17812, F17825, F17827, F17836, F17844, F17851, F17856, F17862, F17866, F17868, F17872, F17879, F17881, F17884, F17907, F17924, F17943, F17945, F17947, F17952, F18181, F18182, F18201, F18227, F18238, F18249, F18266, F18281, GL/MDHL/36. **THIRUMALGHERY:** 081200001, 081200002, 081200004, 081200006, 081200007, 081200008, F7173, F8741, F8833, F8856, F8903, F8926, F8984, F8993, F8994, F9018, F9023, F9036, F9047, F9048, F9057, F9061, F9062, F9063, F9064, F9065, F9091, F9110, F9114, F9119, F9121, F9134, F9135, F9136, F9146, F9156, F9157, F9163, F9180, F9184, F9189, F9194, F9205, F9213, F9214, F9215, F9216, F9221, F9222, F9223, F9224, F9226, F9228, F9229, F9231, F9250, F9254, F9267, F9281, F9284, F9286, F9291, F9369, F9370, F9371, F9372, F9373, F9417, F9418, F9422, F9423, F9426, F9431, F9445, F9448, F9449, F9454, F9455, F9459, F9460.
వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 27.02.2024 to 29.02.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, Plot No: 57, P & T Colony, Beside Raymonds Show Room, Thirumalghery Village, Secunderabad, Telangana - 500015. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.
ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

సూర్య
హైదరాబాద్
గురువారం
8 ఫిబ్రవరి 2024


# కేసీఆర్ మాటలు హాస్యాస్పదం : మంత్రి జూపల్లి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్ కృష్ణా నది జలాల పైన ఉద్యమం చేస్తా అనడం,హాస్యాస్పదం మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నీళ్ళు,నిధులు,నియామకాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ తెలంగాణ ను నట్టేట ముంచారు. ప్రజలను మభ్యపెట్టేందుకు కేసీఆర్ కొత్త తెర లేపారు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కృష్ణా బేసిన్ లో 811 టిఎంసి నీటి నిల్వ ఉంది, కానీ తెలంగాణకు చెందిన వాటా దక్కట్లేదు,ఆ రోజు కేసీఆర్ పట్టించుకోలేదు. ఏపి లో జగన్ ప్రభుత్వానికి వత్తాసు కేసీఆర్ పలికింది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో తెలంగాణ 68% ఉంది, ఆంధ్రప్రదేశ్ 32%ఉంది. దానికి అనుగుణంగా కే.ఆర్.ఎం.బి ఏర్పడింది, 2011 లో పరిధిలోకి వస్తుంది చెప్పింది,ఆరోజు కేసీఆర్ ప్రభుత్వం ఒప్పుకుంది, నీటి హక్కుల కోసం కేసీఆర్ ప్రభుత్వం 10ఏండ్లలో ఏనాడు కొట్లాడలేదు, ముడుపుల కోసం కాలేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టారు, ఉద్యమం చేయాల్సినప్పుడు చెయ్యలేదు ఇప్పుడు ఉద్యమం చేస్తా అంటుండు కేసీఆర్, పునర్విభజన చట్టం లోపభూయిష్టంగా ఉన్నదని ఏనాడు కేంద్రం తో కొట్లాడలేదు. కేఆర్ఎంబికి ప్రాజెక్టు ను అప్పజెప్పి ప్రస్తే లేదు, అప్పజెప్పుతామని ఎప్పుడు మేము చెప్పలేదు, పార్లమెంట్ ఎన్నికల ముందు కేసీఆర్ నాటకాలు ఆడుతున్నారని జూపల్లి విమర్శించారు.



## భారత్, నెదర్లాండ్స్ భాయి భాయి

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నెదర్లాండ్స్ కింగ్ డమ్ రాయబారి మెరిసా గెరార్డ్స్ భేటీ ● రెండు దేశాల దౌత్య సంబంధాలపై చర్చ ● పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :భారత్ లో నెదర్లాండ్స్ కింగ్ డమ్ రాయబారి మెరిసా గెరార్డ్స్ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలపై ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృఎద్ధికి అపారమైన అవకాశాలున్నాయని, అగ్రికల్చర్ సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ ఏర్పాటు, మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అంశాలు ఈ భేటీలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృఎష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**● భారీ బడ్జెట్ దిశగా సర్కార్ కసరత్తు ● సమావేశాలు సజావుగా నిర్వహణకు ప్రత్యేక నోడల్ ఆఫీసర్ ● పాత అసెంబ్లీ భవనంలోకి కౌన్సిల్ ● ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు భద్రత, రక్షణ చర్యలు పటిష్ఠం ● ధర్నాలు, ర్యాలీలపై అప్రమత్తం ● ఏర్పాట్లు కట్టుదిట్టం ● సమీక్ష నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్ ● పకడ్బందీగా వ్యవహరించాలంటూ అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభం కానున్న తెలంగాణ శాసన సభ ,శాసన మండలి సమావేశాలు సజావుగా సాగేందుకు ముందస్తుగా అధికారులతో , పోలీస్ ఉన్నత అధికారులతో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ శాసన మండలి, శాసన సభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి , సమావేశాలు సజావుగా నడిచేలా చర్యలు తీసుకోవాలని,అధికారులు తప్పకుండా ఆఫీసర్ బాక్స్ లో ఉండేలా చూడాలన్నారు.ముఖ్యమంత్రి సూచన మేరకు పాత అసెంబ్లీ భవనంలోకి శాసన మండలిని మార్చాలని నిర్ణయించడం జరిగిందనీ ,దీనికి సంబంధించి ఆర్థిక పరమైన వ్యవహారాలు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాం అన్నారు .ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు భద్రత, రక్షణ వ్యవహారాల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని,అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో ధర్నాలు, ర్యాలీలు జరిగే అవకాశాలు ఉన్నవి. అలర్ట్ గా ఉండాలన్నారు.లాబీల్లోకి విజిటర్స్ గుంపులు గుంపులుగా రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలకు ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , విప్ లు అడ్లూరి లక్ష్మణ్ , బీర్ల ఐలయ్య , సీఎస్ శాంతి కుమారి , డిజిపి రవి గుప్తా , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా నరసింహా చార్యులు , లేజిస్లేచర్ అడ్వైజరీ ప్రసన్న కుమార్ , ఇతర ఉన్నత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

**టీఎస్ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ సందర్భంగా మంత్రి పొన్నం**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ కొండాపూర్ లోని 8వ బెటాలియన్ లో బుధవారం టీఎస్ఆర్టీసీకి చెందిన 80 మంది కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ సందడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, విశిష్ట అతిథిగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హాజరయ్యారు. శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల నుంచి వారు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కొత్త కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను అందజేశారు. కారుణ్య నియామకం ద్వారా టీఎస్ఆర్టీసీలో ఇటీవల 80 మంది కానిస్టేబుళ్లుగా నియమితులయ్యారు. వారిలో 47 మంది పురుషులు కాగా, 33 మంది మహిళలు ఉన్నారు. హైదరాబాద్ లోని కొండాపూర్ 8వ బెటాలియన్ లో పోలీస్ శాఖ సహకారంతో వీరందరికీ ఒక నెల శిక్షణ ఇవ్వడం జరిగింది. వారంతా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్నారు. పాసింగ్ ఔట్ పరేడ్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా టీఎస్ఆర్టీసీ కుటుంబంలో చేరబోతున్న కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. నిబద్ధతతో పనిచేస్తూ.. సంస్థ అభివృఎద్ధికి పాటు పడాలని వారికి సూచించారు. కారుణ్య నియామకాల ద్వారా సర్వీసులో మరణించిన, మెడికల్ అన్ ఫిట్ అయిన సిబ్బంది కుటుంబాలకు సంస్థ భరోసా కల్పిస్తోందన్నారు. కారుణ్య నియామ్కాల కింద 1700 మందికి ఉద్యోగ అవకాశాలను సంస్థ కల్పించిందని తెలిపారు. తాజాగా 813 మందిని నియమిస్తున్నామని, రెండు వారాల్లో నియామక ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. ఎండీ వీసీ సజ్జనర్ ఆధ్వర్యంలో సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకొని 100 శాతం ఆక్యూపెన్సీ దిశగా ముందుకెళ్లడం శుభపరిణామని అన్నారు. కొత్తగా సంస్థలో చేరుతున్న కానిస్టేబుళ్లకు మేడారం జాతర పెద్ద బాధ్యత ఉందని, నిబద్ధతతో పని చేసి భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని అన్నారు. టీఎస్ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని, ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను దేశానికి తెలియజేసేలా సంస్థను తీర్చిదిద్దుతామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ త్వరలోనే కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఆ బస్సుల్లో విధులు నిర్వహించడానికి సిబ్బంది రికట్ మెంట్ కోసం ప్రభుత్వ అనుమతులు కోరామని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. కొత్తగా 80 మంది కానిస్టేబుళ్లు టీఎస్ఆర్టీసీలో చేరుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందులో దాదావు సగం 33 మంది మహిళలు ఉండటం శుభపరిణామన్నారు. ఈ కొత్త రక్తంతో సంస్థ మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నల్లగొండలో సభ నిర్వహించి తీరుతాం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆరునూరైనా నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించి తీరుతాం. తెలంగాణ రైతాంగ హక్కుల సాధనకు పేగులు తెగే దాకా కొట్లాడుతామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలో ఈనెల 13న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరయ్యే బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భందగ ఆయన మాట్లాడుతూ.. పెద్ద పెద్ద రాకాసులతోనే కొట్లాడినోళ్లం. ఈ చిన్న చిన్న రేవంతడ్డి, కోమటిరెడ్డి లాంటి వాళ్లు మాకు లెక్క కాదన్నారు. పోలీస్ యాక్టులు, నిర్భందాలు సంకెళ్లు మాకు కొత్త కాదన్నారు. మేం ఫైటర్స్ చివరి ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

## తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను మొదలుపెట్టాలని భారత జాగృఎతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే స్థానిక సంస్థల్లో దాదావు 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బుధవారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత జాగృఎతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బ్రిటీష్ హయాంలో 1931లో చివరి సారి కులగణన జరిగిందని, అప్పుడు 4300పైగా బీసీ కులాలు ఉన్నాయని తేలిందని ప్రస్తావించారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం దేశంలో కేవలం దాదావు 2400 బీసీ కులాలు ఉన్నాయి.

## కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని
## అన్ని విధాలుగా దోచుకుంది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంభం అని సిబ్లూసీ సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సూపరిపాలన నడుస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్న రు, కాళేస్వరం ప్రాజెక్టు లో దోచుకున్న లక్షల కోట్ల రూపాయలు బయట పెడతారని భయంతో ఆరోపణలు చేస్తున్నారు, మనకు 550 టిఎంసీ ల వాటా రావాలి కానీ కేసీఆర్ ఏనాడు పోరాడిన దాఖలు లేవు, మనకు కేటాయించిన 299 టీఎంసీ లు కూడా వాడలేదు కేసీఆర్ ప్రభుత్వం, 2014 నుండి 2023 వరకు కేవలం 212 లు మాత్రమే వాడారు, నిధులు కేటాయించక పోవడంతో ప్రాజెక్టుల పనులు పెండింగ్ ఉన్నాయి. ఆ నాడు అపెక్స్ కమిటీ మీటింగ్ కు కేసీఆర్ ఏనాడు వెళ్ళలేదు, మీకు తెలంగాణ ప్రజలు ఇప్పటికే తగిన బుద్ధి చెప్పారు, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం

## దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలు

**సిబ్బందిని పరామర్శించిన టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దుండగుల చేతిలో దాడికి గురైన తమ సిబ్బందిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) వీసీ సజ్జనర్, ఐపీఎస్ పరామర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని టీఎస్ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ కండక్టర్, డ్రైవర్ కు టీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని సజ్జనర్ వారికి భరోసా కల్పించారు. దాడిలో గాయాలైన కండక్టర్ రమేష్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఫరూక్ నగర్ డిపోకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. తమ తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి క్రికెట్ బ్యాట్ తో వారిని తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనలో కండక్టర్ రమేష్, డ్రైవర్ షేక్ అబ్దుల్ కి గాయాలయ్యాయి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈ నెల 4న జరిగిందీ సంఘటన. ఈ ప్రమాదంలో తమ సిబ్బంది ఎలాంటి తప్పులేదని, ఉద్దేశపూర్వకంగా సిబ్బందిపై దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ దోమల్ గూడ పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు. కేసు నమోదు చేసి.. నిందితులు మహ్మద్ మజీద్, మహ్మద్ ఖాసీంలను సోమవారం అరెస్ట్ చేశారని వివరించారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దౌర్జన్యం చేస్తే తీవ్రమైన కఠిన చర్యలుంటా యని హెచ్చరించారు. నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న సిబ్బందిపై క్రికెట్ బ్యాట్ తో దాడి చేయడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని, హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామన్నారు.టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## బీజేపీకి బాబూ మోహన్ రాజీనామా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీకి మాజీ మంత్రి బాబుమోహన్ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తనను వాడుకుని బీజేపీ పొమ్మనలేక పొగ పెడ్తోందని ఆరోపణలు చేశారు. ఆందోల్ నియోజకవర్గం నుంచి 2018, 2023లో బీజేపీ తరవున ఎమ్మెల్యేగా బాబుమోహన్ పోటీ చేశారు.తాజాగా బాబుమోహన్.. వరంగల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు. అయితే వరంగల్ టికెట్ బాబుమోహన్‌కు ఇచ్చేం దుకు కమలంపార్టీ నిరాకరించింది. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బీజేపీకి బాబు మోహన్ గుడ్‌బై చెప్పేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్ టికెట్‌ను బాబుమోహన్ కుమారుడు ఉదయ్ మోహన్‌కు ఇవ్వాలని బీజేపీ భావించింది. అయితే తమ కుటుంబంలో బీజేపీ చిచ్చు పెడుతోందని మాజీ మంత్రి ఆరోపించారు. దీంతో బీజేపీ చివరి నిమిషంలో ఆందోల్ టికెట్‌కు బాబూమోహన్‌కు ఇచ్చిన విషయం తెలిసిందే.



## జవాబుదారీతనం ఉండాలి

**● హరితనిధి నిధులను పారదర్శకంగా ఖర్చు చేయాలి ● ప్రజలు, ఉద్యోగుల నుంచి వచ్చిన ప్రతీ రూపాయికీ లెక్క పక్కాగా ఉండాలి ● ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపు ప్రక్రియ నిరంతరం కొనసాగాలి ● హరితనిధిపై అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్ష**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పర్యావరణ పరంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులు పెను సవాలుగా మారుతున్నాయని, పచ్చదనం పెంపు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సచివాలయంలో ఇవాళ హరితనిధి విరాళాలు, వ్యయంపై మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి దాకా హరితనిధి కింద వచ్చిన విరాళాలు, ఖర్చు వివరాలను అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 2021 లో మొదలైన హరితనిధి ద్వారా ఇప్పటి దాకా 69.21 కోట్ల రూపాయలు జమ అయ్యాయని వెల్లడించారు. ఇందులో 43 కోట్ల మేరకు పనులు మంజూరు అయ్యాయని, 29. 39 కోట్లు విడుదల కాగా, 18.72 కోట్ల రూపాయలు పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగతా పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. జిల్లాకు ఒకటి చొప్పున సెంట్రల్ నర్సరీల ఏర్పాటు, ఎవెన్యూ ప్లంటేషన్ కోసం పెద్ద మొక్కల పెంపకం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో మిగిలిన పనులు, దశాబ్ది సంపద వనాల పేరుతో సాగునీటి శాఖ పరిధిలో ఉన్న మిగులు భూముల్లో వనాల పెంపుకంపై ప్రధానంగా హరితనిధి ద్వారా వచ్చిన నిధులతో జరుగుతోందని వెల్లడించారు. ప్రజలు, ఉద్యోగుల నుంచి విరాళాల రూపంలో వస్తున్న హరితనిధిలో ప్రతీ రూపాయకూ పక్కా లెక్కలు ఉండాలని, పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంలో పనులు చేయాలని ఆదేశించారు. కేటాయింపులు, ఖర్చుకు సంబంధించిన వివరాలు ఆన్ లైన్‌లో ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. వివిధ జిల్లాల్లో ఏర్పాటైన నర్సరీలు, జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ కు మంత్రి సూచించారు. పూర్తి అయిన పనుల ఆడిట్ నివేదికలను కూడా పరిశీలించాలని తెలిపారు. మంజూరై, పనులు మొదలు పెట్టని జిల్లాలను నుంచి నిధులను వెంటనే వెనక్కితీసుకుని, తాజా పనులకు కేటాయించాలని అన్నారు. తెలంగాణ నేల స్వభావానికి అనువైన చింత, వేప, రేల లాంటి చెట్లను రహదారుల వెంట నాటేందుకు ప్రాధాన్యతను ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పీసీసీఎఫ్ (హరితహారం) సువర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో**

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. రూ. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృఎద్ధి జరుగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్, విశ్రాంతి గదులు, రూఫ్ టాప్ రైల్వే ట్రాప్ ప్లాట్ ఫారమ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూవుదిద్దుకుంటుందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారన్నారు. 2025 నవంబర్ నాటికి పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, అది కూడా త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే ఆ ప్రాంతాల దగ్గర కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ 22 లిఫ్టులు 30కి పైగా ఎస్కలేటర్లు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి రావడానికి బయటికి వెళ్ళడానికి గగనతలం నుండే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు.


## ఇక మా ఉద్యమం ఉధృతమే

**● బీసీ బిల్లు పెట్టే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాం ● జనాభా ప్రకారం బీసీలకు అన్ని రంగాలలో సమాన వాటా కల్పించాలి ● దేశవ్యాప్తంగా ఉద్యమాలను చేపట్టి బీసీలను బలోపేతం చేస్తాం ● బీసీ వ్యతిరేక పార్టీలను తరిమి కొడతాం ● రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తాం ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో జనాభా ప్రకారం వాటా కల్పించాలని కోరుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో గత వారం రోజులుగా బీసీ సంఘం నాయకులు పర్యటిస్తున్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమాన్ని కి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకాలని, 70 మంది పార్లమెంట్ సభ్యులను కలిసి ఈనెల 5, 6 తేదీలలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారు. ఐదు మంది కేంద్ర మంత్రులను కలిసి బీసీల డిమాండ్లతో కూడిన వినితి పత్రాలను అందజేశారు. బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ బిల్లు పెట్టే వరకు ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 30 ఏళ్ల నుంచి పోరాడుతుంటే సిగ్గు లేదా అని ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. బీసీలు అంటే బిచ్చగాళ్ళు కాదు ఇది ప్రజాస్వామ్యం - ప్రజాస్వామ్య వ్యవస్థలో జనాభా ప్రకారం ఎవరి వాటా వారికి ఇవ్వాలని అన్నారు. ఇది భారతదేశవు నీతి - ధర్మమని తెలిపారు. డిల్లీలో జరిగిన సమావేశంలో మల్లు రవి, హను మంతరావు, గుజ్జ కృష్ణ, భరత్ కుమార్, లాల్ కృష్ణ, రాజ్ కుమార్, పితాని ప్రసాద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వ త్వరలో చేపట్టబోయే జనాభ గణనలో బి.సి కుల గణన చేపట్టాలి. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతం కు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలి. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృఎద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్,ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకరావాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ ను తోలగించాలి. రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి. ప్రపంచీకరణ సరళీకృత ఆర్థిక విధానాలు రావడంతో ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలి.సుప్రీమ్ కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్ర స్థాయిలో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి. కేంద్ర బడ్జెటులో బి.సి లకు 2 లక్షల కోట్లల బడ్జెటు కేటాయించి బి.సి లకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ మరియు ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలి. జాతీయ బి.సి ఫైనాన్స్ కార్పోరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేయాలి. బి.సి కార్పొరేషన్ బడ్జెట్ ఏటా 50 వేల కోట్లు కేటాయించి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుంచి 50 లక్షల వరకు 80 శాతం సబ్సిడి తో రుణాలు మంజూరు చేయాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి. కులగణనలో జనగణన చేపట్టాలి అనే 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను కేంద్రమంత్రులకు అందజేశారు.

## ఢిల్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా మల్లు రవి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జిగా తెలంగాణకు చెందిన మల్లు రవి ని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన మల్లు రవిని ఢిల్లీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా నియమించడం పట్ల మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో అనుభవమున్న మల్లు రవి ఢిల్లీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమించడం అభినందనీయమన్నారు. మల్లు రవి నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో సైతం 15 పార్లమెంట్ స్థానాలు గెలుచుకొని ముందు వరసలో ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. మల్లు రవిని కలిసిన వారిలో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ కూడా ఉన్నారు.



పాఠశాల విద్యలో అభ్యాసనా

## సంక్షోభానికి కారకులెవరు?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత నెల రోజులు గడవక ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై సమీక్ష జరపడం, ఆ సమీక్షలో మూసివేసిన పాఠశాలలను తెరిపించాలని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని తద్వారా ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరుస్తానని ప్రకటించడం మంచి పరిణామం. అయితే ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే, నియంత్రించాలంటే రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులను కేటాయించడం అత్యవసరం అనే విషయం మరచిపోకూడదు. రిపోర్ట్ 2023లో చెప్పిన విషయమేమిటంటే తెలంగాణలో ఎనిమిదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 58% మంది రెండవ తరగతి పుస్తకము చదవలేక పోతున్నారు. అలాగే పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులుకూడ 50శాతం మంది రెండవ తరగతి పుస్తకం చదవలేక పోతున్నారు. అయితే ఈ అభ్యాసన సంక్షోభానికి కారణాలేమిటో ఆసర్ రచయితలు చెప్పకుండా మౌనంగా ఉండడం ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో వారి విజ్ఞతకే వదిలేద్దాం. అక్కడ కూడ మౌలిక వసతులు లేక, ఆట స్థలాలు లేక, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకపోవడం వలన నాణ్యమైన విద్య అందడం లేదు అనేది కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ చూసినప్పుడు తెలుస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకపోవడం, ఒక గదిని నిర్మించకపోవడం. ఇప్పటికీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు ఐదు టీచర్లు ఉండవలసిన చోట సగటున ఇద్దరు మాత్రమే ఉన్నారు.అలాగే ఉన్నత పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఒక టీచరు ఉండవలసిన చోట సబ్జెక్టు టీచర్లు,లాంగ్వేజ్ టీచర్స్ కూడా లేకపోవడం గమనించవలసిన విషయం. 6678 స్కూళ్లలో ఒకే టీచరు ఉన్నారు. ఒకే ఒక్క టీచరు అయిదు తరగతులకు బోధిస్తున్న స్కూల్లు ఉన్నాయి.7000 స్కూళ్లకు ఒకటే గది ఉంది. 75% పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది అయిన అటెండర్లు, క్లర్కులు లేరు. వందకు వంద శాతం స్కూల్ లలో స్కావెంజర్లు లేరు. పర్యవేక్షణ అంతరించిపోవడం పాఠశాల విద్యలో పర్యవేక్షణ పూర్తిగా కనుమరుగైపోయింది.రాష్ట్రంలో లోని 33 జిల్లాలకు కేవలం 12 జిల్లాలకు మాత్రమే రెగ్యులర్ డిఈఓ పోస్టులు కలవు. అందులో ఏడు జిల్లాలకు మాత్రమే రెగ్యులర్ డీఈవోలు పనిచేస్తున్నారు. ఇంకా 21 జిల్లాలకు డిఇఓ పోస్టులు మంజూరు చేయలేదు. ఇన్చార్జిలతోనే నడుస్తున్నాయి.62 డిప్యూటీ డిఇఓ పోస్టులకు 58 ఖాళీలు ఉన్నాయి. 610 మండలాలకు కేవలం 14 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈఓ లు పనిచేస్తున్నారు.

# మంచి పనులు చేసిన వారికి ఎప్పుడూ గౌరవం ఉండదు

● వారి పనుల్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు ● కొందరు మాత్రమే సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటున్నారు ● తప్పుడు పనులు చేసిన వాళ్లకు శిక్ష పడదు ● కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ... కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవకాశవాద రాజకీయాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీలోనే ఉండాలని చాలా మంది నేతలు కోరుకుంటున్నారని, అది ప్రజాస్వామ్య దేశానికి అంత మంచిది కాదని అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరో కొందరు మాత్రమే తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటున్నారని, ఆ సంఖ్య కూడా తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మంచి చేసే వాళ్లకు ఎప్పుడూ తగిన గౌరవం లభించదు అంటూ ఆయన చేసిన కామెంట్స్ అలజడి సృష్టిస్తున్నాయి. అధికారం ఏ పార్టీది అయినా సరే. మంచి పనులు చేసిన వాళ్లకు ఎప్పుడూ తగిన గౌరవం ఉండదు. తప్పుడు పనులు చేసిన వాళ్లకు శిక్ష పడదు. ఇది నా సన్నిహితులతో ఈ విషయాన్ని చాలా సరదాగా చెబుతుంటానన్నారు. పార్లమెంట్ సభ్యులకు అవార్డులు ప్రదానం చేసే కార్యక్రమానికి హాజరైన నితిన్ గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేయడం మరింత చర్చకు దారి తీసింది. ఇదే క్రమంలోనే సభలో సరైన విధంగా చర్చలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సిద్ధాంతాలకు తామే కట్టుబడకుండా చాలా మంది రాజకీయ నేతలు ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తున్నారని అన్నారు. సభలో చర్చ జరిగినప్పుడు అభిప్రాయ భేదాలు రావడం చాలా సహజం. అది మా సమస్య కాదు. కానీ...ఓ పద్ధతి ప్రకారం చర్చ జరగనీయకుండా చేయడమే ఇబ్బందిగా మారుతోంది. ఓ ఆలోచనా విధానం లేకుండా ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ఎవరో కొంత మంది మాత్రమే తమ విలువలకు కట్టుబడి ఉంటున్నారు. ఇప్పుడు వారి సంఖ్య కూడా తగ్గుతోంది. ఇది ప్రజాస్వామ్య దేశానికి అంత మంచిది కాదు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిది అని ప్రధాని మోదీ ఎప్పుడూ చెబుతుంటారు అని నితిన్ గడ్కరీ అన్నారు. రాజకీయ నేతలు వస్తుంటారు పోతుంటారని కానీ వాళ్లు చేసిన మంచి పనుల్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు నితిన్ గడ్కరీ. అదే వాళ్లకు గౌరవం తీసుకొస్తుందని వెల్లడించారు. ఈ సమయంలోనే ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఎప్పుడూ పద్ధతిగా మాట్లాడేవారని అన్నారు. కొన్ని మీడియా సంస్థలూ గడ్కరీ రిటైర్ అయ్యే అవకాశాలున్నాయంటూ ప్రచారం చేశాయి. గతంలో కొన్ని సార్లు కేంద్రంపై సంచలన వ్యాఖ్యలు చేసి ఆ తరవాత...వాటిపై గతేడాది ఓ కార్యక్రమంలో వివరణ ఇచ్చారు గడ్కరీ. అప్పటి నుంచి అధిష్ఠానంతో గడ్కరీకి భేదాభిప్రాయాలున్నాయన్న వదంతులు వచ్చాయి. ఇప్పుడు ఏకంగా రాజకీయాలకే గుడ్బై చెప్పేస్తున్నారంటూ వార్తలు వినిపించాయి. దీనిపై స్వయంగా గడ్కరీయే క్లారిటీ ఇచ్చారు. కాస్త బాధ్యతగా నడుచుకోవాలంటూ మీడియాకు చురకలు కూడా అంటించారు. రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనే లేదని తేల్చి చెప్పారు. ముంబయి గోవా నేషనల్ హైవే నిర్మాణ పనులను సమీక్షించిన గడ్కరీ..ఆ తరవాత ఈ వ్యాఖ్యలు చేశారు.

## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి



సామాన్య ప్రయాణికుల వలే రైల్లో విద్యార్థులతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముచ్చట్లు

ఢిల్లీ: నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని ఢిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి భవన్ కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ను ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెట్రో పనితీరు, ఇతర వివరాలను డీఎంఆర్సీ ఎండీ వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు.

అమృత్ ఉద్యాన్గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్తో పాటు రాష్ట్రపతి భవన్లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా అమృత్ ఉద్యాన్-2024 ( )ను ఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. దీని సందర్శనకు వెళ్లే పర్యటకుల కోసం ఢిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్కు వెళ్లొచ్చని తెలిపింది.

హరీశ్ రావు మాట్లాడుతుండగా కరెంట్ కట్...

## మార్పు వచ్చిందంటూ సెటైర్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఈ రోజు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతుండగా కరెంట్ పోయింది. దీంతో కాంగ్రెస్ రాగానే మార్పు వచ్చిందంటూ ఆయన సెటైర్ వేశారు. ఈ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న కరెంట్ పరిస్థితి గురించి వివరించారు. హరీశ్ రావు కరెంట్ పరిస్థితి గురించి వివరిస్తున్న సమయంలోనే విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. దీంతో మార్పు వచ్చిందంటూ ఆయన సెటైర్ వేశారు. దీంతో సభ నవ్వులతో నిండిపోయింది. జనరేటర్ ఆన్ చేయడంతో హరీశ్ రావు తిరిగి ప్రసంగం కొనసాగించారు. కేసీఆర్కు జనగామ అంటే అమితమైన ప్రేమ అని హరీశ్ రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని చెప్పారు. మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదన్నారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ జనగామ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి రెండు నెలలు పూర్తయిందన్నారు. 100 రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## ప్రత్యర్థులు లేరు.. అయినా ఓడిన నిక్కీహేలీ..!

నెవడా ప్రైమరీలో భారత సంతతి అభ్యర్థి నిక్కీ హేలీకి ఎదురుదెబ్బ

వాషింగ్టన్: ఈ ఏడాది జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వం కోసం రాష్ట్రాల వారీగా ప్రైమరీలు జరుగుతున్నాయి. తాజాగా నెవడాలో రిపబ్లికన్ పార్టీ తరవున అభ్యర్థిత్వం కోసం జరిగిన ప్రైమరీలో నిక్కీహేలీ కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రత్యర్థులు ఎవరూ లేకపోయినా..ఓటర్లు ఆమెకు షాకిచ్చారు. నన్ ఆఫ్ దీజ్ కాండిడేట్స్ మీట నొక్కి ఆమెను తిరస్కరించారు. అంటే మనదగ్గర నోటా లెక్క. నన్ ఆఫ్ దీజ్ కాండిడేట్స్కు 61 శాతం ఓట్లు పోలవ్వగా.. నిక్కీకి 32 శాతం ఓట్లు వచ్చాయి. నెవడాలో ప్రధాన పోటీదారైన ఆమెను ఓటర్లు ఈ రకంగా ఓడించారు. ఆ రాష్ట్రంలో ఫిబ్రవరి 6న డెమోక్రట్, రిపబ్లికన్ పార్టీలకు ప్రైమరీలు జరిగాయి. డెమోక్రట్ల తరవున ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్( ) విజయం సాధించారు. రిపబ్లికన్ల తరవున ప్రైమరీలో మాజీ అధ్యక్షుడు ట్రంప్() బరిలో నిల్చోలేదు. కేవలం నిక్కీ మాత్రమే పోటీ చేశారు.నిక్కీ కి ఇది బ్యాడ్ నైట్ అని ట్రంప్ ఎద్దేవా చేశారు. 30 శాతం ఓట్లను నన్ ఆఫ్ దీజ్ కాండిడేట్స్కు కోల్పోయారని విమర్శించారు.



మొత్తంగా ప్రైమరీల్లో ఆమెకు ఇది మూడో ఓటమి. వరుస విజయాలతో ట్రంప్ దూకుడు మీద ఉన్నారు.

# డిఎస్సి ద్వారా 6,100 పోస్టుల భర్తీకి చర్యలు

● టెట్, డిఎస్సి-2024 పరీక్షల షెడ్యూల్ విడుదల ● ఈనెల 8న టెట్కు,12న డిఎస్సికి నోటీఫికేషన్లు జారీ ● పరీక్షలకై రాష్ట్రంలోని కేంద్రాలతో పాటు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, బరంపురంల్లో కూడా పరీక్షా కేంద్రాల ఏర్పాటు ● ఈప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకూ 14వేల 219 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ ● రెండు టెస్టులు కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహణకు ఏర్పాట్లు ● ఈఐదేళ్ళలో విద్యారంగం అభివృద్ధికి 73 వేల కోట్లు ఖర్చు చేశాం ● రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న6వేల 100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్(డిఎస్సి)ని నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఎపి టెట్ మరియు డిఎస్సి 2024 పరీక్షల షెడ్యూలను విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏడు యాజమాన్యాలు కింద ఉన్న అనగా జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, ఎపి మోడల్ స్కూల్స్,ఎపి రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూటషన్ సొసైటి,ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ,(గురుకులం),ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ(ఆశ్రమ్),ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసేటీ,మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సొసైటీల కింద పనిచేస్తున్న విద్యాసంస్థల్లోని ఖాళీలన్నిటి భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. వాటిలో ఎస్జిటి 2వేల 280 ఖాళీలు,స్కూల్ అసిస్టెంట్ 2వేల 299,టిజిటి 1264,పిజిటి 215, ప్రిన్సిపల్స్ 42 ఖాళీలు కలిపి మొత్తం 6వేల 100 పోస్టులను డిఎస్సి 2024 ద్వారా భర్తీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. కాగా ఈప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకూ 14వేల 219 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వివరించారు.వచ్చే ఏప్రిల్ నాటికి ఖాళీ అయ్యే ఉపాధ్యాయ ఖాళీలన్నిటినీ రానున్న డిఎస్సి ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాకు స్పష్టం చేశారు.అంతే గాక జీరో వేకెన్సీ అనే విధానంతో ఖాళీలన్నిటినీ భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స తెలిపారు. ఎపి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఎపిటెట్)కు సంబంధించి ఈనెల 8న నోటిఫికేషన్ జారీ చేసి ఈనెల 27 నుండి మార్చి 9 వరకూ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి)విధానంలో పరీక్షలు నిర్వహించి మార్చి 14న ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.అదే విధంగా డిఎస్సికి సంబంధించి ఈనెల 12న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని,మార్చి 15 నుండి 30 వరకూ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో పరీక్షలు నిర్వహించి ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. సమీప రాష్ట్రాల్లో నివసిస్తున్నతెలుగు అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈపరీక్షల నిర్వహణకు రాష్ట్రంలోని కేంద్రాలతో పాటు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, బరంపురంల్లో కూడా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ కూడా అభ్యర్థులకే ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.డిఎస్సిలో ఎంపికైన వారికి జూన్ లో ఉపాధ్యాయ నియామక ఉత్తర్వులను జారీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఈప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని ఈఐదేళ్ళలో విద్యపై 73 వేల కోట్ల రూ.లను ఖర్చు చేయడం జరిగిందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. వారం రోజుల క్రితం ఐబితో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ ఎపి టెట్,డిఎస్సి 2024 షెడ్యూల్ వివరాలు వివరించారు.జిల్లాల వారీగా ఖాళీల వివరాలను రిజర్వేషన్లతో సహా నోటిఫికేషన్లో పొందుపర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు టెక్నాలజీ లెడ్ టెస్టింగ్ ట్రైనింగ్ కార్యాక్రమాలను నిర్వహించడం జరుగుతుందని,అదే విధంగా ఆంగ్లమాధ్యంపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ టెట్,డిఎస్సి పరీక్షల నిర్వహణపై ఫిర్యాదుల నివృత్తికి ఈనెల 8వ తేదీ నుండి విద్యాశాఖ కమీషనర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఈసమావేశంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమీషనర్ పి.భాస్కర్,విద్యాశాఖ జెడిలు మేరీ చంద్రిక,మొవ్వా రామలింగం,పత్రాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిజాయితీ పరుడని జగన్మోహన్ రెడ్డే రుజువు చేశాడు

● 53రోజులు చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించారు ● స్కిల్ కేసులో ఒక్క ఆధారం కూడా కోర్టుకు జగన్ సర్కార్ చూపలేకపోయింది ● పార్టీకోసం, నాయకుడికోసం ప్రాణాలొదిలిన కార్యకర్తలను ఆదుకోవడం నా కర్తవ్యం ● చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



చిలకలూరిపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం ఆధారాల్లేని ఓ కేసులో కుట్ర పూరితంగా ఇరికించి 53 రోజులు అక్రమంగా జైల్లో నిర్బంధించిందని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. చిలకలూరిపేట నియోజక వర్గం, యడ్లపాడు గ్రామంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు, మహిళలను ఉద్దేశించి భువనేశ్వరి ప్రసంగించారు. ఈ సందర్భంగా భువనమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టిన విషయం ప్రపంచమంతా తెలిసిన విషయమే.బీయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చంద్రబాబు పెద్దపెద్ద కంపెనీలను తీసుకొచ్చారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తప్పుబట్టింది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో అవినీతి జరిగిందని, ప్రజాధనాన్ని చంద్రబాబు లూటీ చేశారని ఎలాంటి ఆధారాల్లేకుండా కేవలం ఆరోపణలతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో జగన్ సర్కార్ ఒక్క ఆధారాన్ని కూడా కోర్టుకు ఇవ్వలేకపోయింది. అంటే చంద్రబాబు నిజాయితీపరులని జగన్మోహన్ రెడ్డే ఒప్పుకున్నాడు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక, మనస్తాపానికి గురై పార్టీ బిడ్డలు మృతిచెందారు. వారి కుటుంబాలను పరామర్శించడం, వారిని ఓదార్చడం నా కర్తవ్యం. నా కర్తవ్యాన్ని మర్చిపోకుండా నేడు పార్టీ బిడ్డల కుటుంబాలను కలిసి, పరామర్శిస్తున్నాను. నాకు సంఘీభావం తెలిపేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా పెద్దఎత్తున కదలివస్తున్న కార్యకర్తలు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబంపై రాష్ట్ర ప్రజలు, మహిళలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక హోదా గురించి మాట్లాడే

## నైతిక హక్కు షర్మిలకు లేదు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : చంద్రబాబు ఎందుకు ఢిల్లీ వెళ్తున్నారో మాకు తెలియదని, పొత్తుల వ్యవహారం బీజేపీ అగ్రనాయకత్వం చూసుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బుధవారం గుంటూరు రైల్వేస్టేషన్లో అయోధ్యకు రామభక్తుల కోసం ప్రత్యేకంగా బయలుదేరిన రైలును ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారనేది మీడియా చెబుతుంటే చూస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎవరితో భేటీ అవ్వాలో, పొత్తులు ఎవరితో పెట్టుకోవాలో తమ అగ్రనాయకత్వం చూసుకుంటుందని చెప్పారు. బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే వ్యవహారాల పై మాకు అవగాహన ఉండదన్నారు. అలాంటి విషయాలపై స్పందించడం సరికాదని, కొన్ని పరిమితులు ఉంటాయాని వెల్లడించారు. రాష్ట్రంలో ఏం జరగబోతుందో మీరే చూస్తారని, తినబోతూ రుచి అడగవద్దని చెప్పారు. జరుగుతున్న ప్రచారాలు చూస్తే మూడు నాలుగు రోజుల్లో పూర్తి క్లారిటీ వస్తుందన్నారు. రాష్ట్రం బాగుండాలి, రాష్ట్రంలో ప్రజా కంటక పాలన అంతం అవ్వాలి, ఆ నినాదంతోనే రాష్ట్ర బీజేపీ నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు. షర్మిలకు ప్రత్యేక హోదా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ముందు ప్రత్యేక హోదా అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని చెప్పారు. ప్రత్యేక హోదా అంశాన్ని చట్టంలో ఎందుకు చేర్చలేదో ఆమె ఉండే పార్టీ నే అడగాలని తెలిపారు.అయోధ్యలోని బాలరాముని ఆలయం దర్శనార్థం గుంటూరు నుంచి రామభక్తులతో బయల్దేరిన అయోధ్య ప్రత్యేక రైలును బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్, శివస్వామిజీ జెండా ఊపి ప్రారంభించారు. పురందేశ్వరి మాట్లాడుతూ ఏపీ నుంచి అయోధ్యకు వెళ్తున్న తొలి రైలు అని చెప్పారు. భక్తులు బాలరాముని దర్శనం కోసం వెళుతుంటే చూడాలని మాత్రమే వచ్చానన్నారు.


## నిర్దేశిత లక్ష్యాల సాధనకు మరింత కృషి చేయాలి

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి

● యూనిసెఫ్ సహకారంతో రాష్ట్రంలో అమలవుతున్న పథకాలపై వార్షిక రిఫ్లెక్సన్ సమావేశం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో యూనిసెఫ్ సహకారంతో అమలవుతున్న వివిధ పథకాలపై బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి అధ్యక్షతన వార్షిక సంయుక్త రిఫ్లెక్సన్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో చిన్నారుల విద్య పై అంగన్ వాడీ వర్కర్లు,సూపర్ వైజర్లు, సిడిపిఓలకు అవగాహన కల్పించేందుకు యూనిసెఫ్ రూపొందించిన ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సును సిఎస్ ప్రారంభించారు. ఈసందర్భంగా సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూనిసెఫ్ సహకారంతో అమలువుతున్న వివిధ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు మరింత కృషి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు,పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.మహిళలు,చిన్నారుల సంక్షేమానిక సంబంధించిన వివధ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో యూనిసెఫ్ సహకారం కూడా అవసరం ఉందని ఆదిశగా తగిన తోడ్పాటును అందించాలని సిఎస్ విజ్ఞప్తి చేశారు.

ఈసమావేశంలో యూనిసెఫ్ చీఫ్ ఫీల్డు అధికారి డా.జీలలెం బి.టాఫ్పే మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నారుల సంక్షేమానికి అద్భుతమైన చర్యలు తీసుకుంటోందని అభినందించారు.చిన్నారులు మహిళలకు సంబంధించిన నిర్దేశిత సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల సాధనలో యూనిసెఫ్ రాష్ట్ర ప్రభుత్వానికి తమవంతు తోడ్పాటును అందిస్తుందని చెప్పారు. ఈసమావేశంలో ఇప్పటి వరకూ రాష్ట్రంలో యూనిసెఫ్ సహకారంతో అమలవుతున్న వివిధ పథకాలు వాటి ద్వారా సాధించిన ఫలితాలు,లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్షించారు. అదే విధంగా 2024 సంయుక్త వర్కు ప్లాన్ వే పార్వార్డ్ పై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్ జైన్, బి.రాజశేఖర్, డైరెక్టర్ జనరల్ ఎపి హెచ్ఆర్డిఐ ఆర్పి సిసోడియా,స్త్రీ శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, ప్రణాళికా శాఖ కార్యదర్శి ఎం.గిరిజా శంకర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి జి.చంద్రుడు, గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ హెచ్.ఎం.ధ్యాన చంద్ర, యూనిసెఫ్ కు చెందిన వివిధ రంగాల స్పెషలిస్టులు వెంకటేశ్ అరలి కట్టి డా.శ్రీధర్, డా.శాలిమా భాటియా, ప్రోసన్ సేన్, శేషగిరి,కె.మధుసూధన రావు,రేణి కురియన్, చైల్డ్ ప్రొటెక్సన్ అధికారి మురళీ కృష్ణ,దక్షిణ భారత డిఆర్ఆర్ అధికారి డా.మహేంద్ర రాజారామ్, ఇంకా వెంకట సుబ్బారెడ్డి, రేశా నికుంజి దేశాయ్, సోనీ అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



## రానున్నది జనసేన తెలుగుదేశం ప్రభుత్వమే

● జనసేన నగర అధికార ప్రతినిధి గయాసుద్దీన్

● అంగరంగ వైభవంగా ఐజా రథయాత్ర

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుపొంది జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కావడం తధ్యమని జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) అన్నారు. బుధవారం ఐజా రథ యాత్ర పేరుతో పాల ఫ్యాక్టరీ వద్ద నుంచి వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు వెంటరాగా గయాసుద్దీన్ పంజా సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్, తెలుగుదేశం అధినేత చంద్రబాబుల ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతోందని చెప్పారు . కోస్తా ఆంధ్రాలో విజయవాడ పశ్చిమ మాత్రమే మైనార్టీలకు కంచుకోట వంటిదని, అందుకే విజయవాడ పశ్చిమ సీటును మైనార్టీలకు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. పశ్చిమ లో జనసేన పార్టీకి ఉన్న ఏకైక మైనార్టీ నాయకుడిని తానేనని ఐజా చెప్పారు. గత ఎన్నికల నుంచి పార్టీ కోసం తాను ఎంతో కష్టపడుతున్నానని, అనేక కార్యక్రమాలను, ప్రజాసేవ కార్యక్రమాలను చేసినట్లు ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సోదరులంతా జనసేన, టిడిపిలకి మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన చెప్పారు. వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నెరవేర్చలేదని లేదని విమర్శించారు. అందుకే రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు మైనార్టీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. పశ్చిమ టిక్కెట్ ను పొత్తులో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీలో ఎవరికిచ్చినా తాము పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తామని అన్నారు. జనసేన పార్టీ జెండా మోస్తున్న సిన్సియర్ నాయకుడు అయిన తాను జనసేన తరవున తనకు పశ్చిమ టిక్కెట్ కేటాయించాలని ఆశించడంలో తప్పు లేదని గయాసుద్దీన్ స్పష్టం చేశారు. నేటి తన ప్రజా యాత్రలో పెద్ద సంఖ్యలో యువత మహిళలు పాల్గొనడం పట్ల ఆయన కృతజ్ఞతలు చెప్పారు. గత నెలలో ఐజా ప్రజా యాత్ర పేరిట భవానిపురంలో చేసిన పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. నేటి రెండవ యాత్రకు కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు ,జనసేన అభిమానులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని చెప్పారు. కాగా మార్గ మధ్యంలో సర్దార్ మరుపిళ్ళ చిట్టి విగ్రహానికి ఐజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఐజా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ సలామ్ ట్రైలర్



భారతదేశంలో ఎన్నో మతాలు, కులాల వాళ్లు ఇక్కడ ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా ఆనందంగా జీవిస్తున్నారు. కానీ కొందరు స్వార్థ రాజకీయాలతో మనలో మనకు గొడవలు పెట్టారు. దీని వల్ల నష్టం జరిగింది. అయితే ఇలాంటి చెడు పరిమాణాల నుంచి ప్రజలను, దేశాలను కాపాడిన వారెందరో ఉన్నారు. అలాంటి ఓ హీరో మొయిద్దీన్ భాయ్. మొయిద్దీన్ భాయ్ పాత్రలో సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లాల్ సలామ్ సినిమాను లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. సుభాస్కరణ్ నిర్మాతగా.. ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 9న విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీ లక్ష్మీ మూవీస్ గ్రాండ్‌గా విడుదల చేస్తోంది. ట్రైలర్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. ఊరిలో ఒక్క మగాడు లేడా? ఊర్లో ఉన్నోళ్లందరినీ తీసుకెళ్లి బొక్కలే వేశారు అనే డైలాగ్తో ట్రైలర్ ప్రారంభం అయింది. ఆ తరువాత ఊరి వాతావరణం, క్రికెట్ ఆట, జాతర సీన్లు, రాజకీయంతో ముడిపడ్డ సన్నివేశాలను చూపించారు. మందిని కూడ బెట్టేవాడి కన్నా.. ఎవడి వెనకాల మంది ఉంటారో వాడే చాలా ప్రమాదకరం.. వాడ్ని ప్రాణాలతో వదిల పెట్టకూడదు అనే డైలాగ్తో రజినీకాంత్ ఎంట్రీ అదిరిపోయింది. బిడ్డ సంపాదిస్తే ఇంటికి గౌరవం.. బిడ్డ సాధిస్తే దేశానికే గౌరవం, మతాన్ని నమ్మితే మనసులో ఉంచుకో.. మానవత్వాన్ని అందరితో పంచుకో.. ఇండియన్గా నేర్చుకోవాల్సింది అదే అని తలైవా రజినీకాంత్ చెప్పే డైలాగ్స్ అద్భుతంగా ఉన్నాయి.

# ఈగల్ మోస్ట్ స్టైలిష్ రిలీజ్ ట్రైలర్



మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ ఈగిల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఈ చిత్రం రిలీజ్ ట్రైలర్ ని విడుదల చేశారు. దర్శకులు అనిల్ రావిపూడి, బాబీ, హరీష్ శంకర్లతో కూడిన ట్వీట్ల థ్రెడ్తో మేకర్స్ ఉదయం నుండి దీని కోసం చాలా ఆసక్తిని పెంచారు. రిలీజ్ ట్రైలర్ రవితేజ ఫెరోషియస్ అవతార్ను ప్రజెంట్ చేసింది. టెర్రిఫిక్ డైలాగ్లు, దావ్జాంద్ అద్భుతమైన బిజిఎమ్ తో అదరగొట్టింది. టేకింగ్ టాప్ క్లాస్ గా వుంది. ప్రొడక్షన్ డిజైన్ చాలా లావిష్ గా వుంది. వచ్చాడంటే మోతర, విధ్వంసాల జాతర అనే లైన్స్ సినిమాలోని మాస్ మహారాజా పాత్రను వివరిస్తూ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైన్మెంట్‌ని ప్రామిస్ చేస్తున్నాయి. రిలీజ్ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. విడుదలకు ముందు అభిమానులకు చాలా ఉత్సాహాన్ని ఇచ్చింది.

# విజయ్ దేవరకొండ లిరికల్ సాంగ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ఫిల్మ్ ఫ్యామిలీ స్టార్. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు.



ఇవాల్టి నుంచి ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ బిగిన్ అయ్యాయి. ఇవాళ ఫస్ట్ సింగిల్ 'నందనందనా..' రిలీజ్ చేశారు. 'నందనందనా..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ కంపోజిషన్‌లో అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా సిధ్ శ్రీరామ్ పాడారు. 'ఏమిటిది చెప్పీ చెప్పనట్టుగా ఎంత చెప్పిందో, సూచనలు ఇచ్చీ ఇవ్వనట్టుగా ఎన్నెన్ని చ్చిందో, హృదయాన్ని గిచ్చీ గిచ్చుకా. .ప్రాణాన్ని గుచ్చీ గుచ్చుకా..చిత్రంగా చెక్కింది దేనికో..' అంటూ సాగిన ఈ పాట క్యాచీ ట్యూన్ తో ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్ అవుతోంది. ఈ లిరికల్ వీడియోతో 'నందనందనా..' పాట ఫ్యామిలీ స్టార్ మూవీకి ఒక స్పెషల్ అట్రాక్షన్ కానుందని తెలుస్తోంది.

# గామి మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతి



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, విద్యాధర్ కాగిత దర్శకత్వంలో విశ్వక్ సేన్ చేస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'గామి'. కార్తీక్ కల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అడ్వెంచర్ డ్రామాని వి సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ గామి రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ సందర్భంగా చిత్ర బృఎందం గ్రాండ్ గా ప్రెస్ మీట్ ని నిర్వహించింది. ప్రెస్ మీట్ లో మాస్ క దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. వారణాసిలో గామి షూటింగ్ చేస్తున్నపుడు ఫోన్ లో ఫలక్ నామా దాస్ టీజర్ ఎడిట్ చేస్తుండేవాడిని. దర్శకుడు విద్యాధర్ గామి కోసం చాలా రిసెర్చ్ చేశాడు. సినిమాలోని ప్రతి ఎలిమెంట్ గురించి చాలా లోతుగా రాసుకున్నాడు. ఈ సినిమా మొదలుపెట్టినప్పుడే సమయం పడుతుందని తెలుసు. దాదావు నాలుగున్నరెళ్ళు పాటు చేశాం. ఇంత సమయం ఇచ్చాము కాబట్టే మంచి సీజీని రాబట్టుకున్నాం. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. అయితే అవేమీ గుర్తు లేవు. అయితే నిజంగానే కుంభమేళాలో ఒకరిద్దరు నేను అఘోర అనుకోని ధర్మం చేశారు. వారణాసిలో చలికి వణుకుతూ ఓ మూలకూర్చున్నప్పుడు ఓ మూసలామె భోజనం పెట్టి టీ ఇచ్చింది. సినిమా ట్రైలర్ చూశాను. మైండ్ బ్లోయింగ్ గా వుంది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందనే నమ్మకం వుంది. గామి మార్చి 8న విడుదలౌతుంది. ఖచ్చితంగా అందరినీ సరికొత్తగా అలరిస్తుంది అన్నారు దర్శకుడు విద్యాధర్ కాగిత మాట్లాడుతూ.. అతని అతిపెద్ద భయం మానవ స్పర్శే. అతని లోతైన కోరిక మానవ స్పర్శే. మానవ స్పర్శ లేని జీవితాన్ని ఊహించలేం. అలాంటి సమస్య ఎదుర్కొంటున్న అఘోర శంకర్ (విశ్వక్ సేన్) హిమాలయాల్లో చేసే సాహసోపేత ప్రయాణం, దీనితో పాటు సమాంతరంగా కొన్ని పాత్రలు నడుస్తుంటాయి. వాటి ప్రయాణం ఘోర ప్రయాణంతో ఎలా ముడిపడి వుంది, చివరగా అఘోర తన లక్ష్యాన్ని చేరుకున్నాడా లేదా అనేది గామి కథాంశం అన్నారు.

# ఊరు పేరు భైరవకోన

## ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఫాంటసీ థ్రిల్లర్

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యాజ్ బజ్ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ 'ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. దర్శకుడు విఐ ఆనంద్ గారు ఈ కథ చెప్పారు. నాకు చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. అసలు ఇలాంటి కథ ఎలా అలోచించగలిగారో అనిపించింది. ఇలాంటి పాత్ర గతంలో ఎప్పుడూ చేయలేదు. చేయగలనా? లేదా? అని ఆలోచించుకోవడానికి కొంత సమయం అడిగాను. తర్వాత ఆనంద్‌గారు కంప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది విగానే చాలా ఆనందంగా అనిపించింది. చేయగలననే నమ్మకం కుదిరింది. ఇందులో భూమి అనే పాత్రలో కనిపిస్తాను. భూమి ట్రైబల్ గర్ల్. తన వూర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కనిపిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం వున్న అమ్మాయి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు అర్ధమౌతుంది. స్వాతిముత్యం, మిడిల్ క్లాస్ మేలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్ డోర్ పాత్రల్లో కనిపించాను. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి. ట్రైలర్ లో చూస్తే నాకు ఒక యాక్షన్ సీన్ వుంటుంది. భూమి పాత్రలో చాలా స్ట్రెంత్, పవర్ వుంది. నేను హిల్ స్టేషన్(కూర్గ్) నుంచి వచ్చాను. ప్రకృతి జీవితంలో ఒక భాగం. నిజ జీవితంలో కూడా మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులని ఆరాధిస్తాం. ఆ రకంగా భూమి పాత్ర నేను రిలేట్ చేసుకునే విధంగా వుంది. సందీప్ కిషన్‌గారు అందరిని చాలా గౌరవంతో చూస్తారు. ప్రతి ఒక్కరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడతారు. ఆయన దయగల మనిషి. మంచి హ్యూమన్ బీయింగ్. గ్రేట్ కో స్టార్. ఊరు పేరు భైరవకోన అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్. ప్రేక్షకుడు ఎడ్జ్ అఫ్ ది సీట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్‌ని ఇస్తుంది. అద్భుతమైన సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ వున్నాయి. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. అలాగే ఇందులో చాలా మంచి సందేశం కూడా వుంది.



# టిల్లు స్క్వేర్ నుంచి స్పెషల్ బర్త్‌డే గ్లింప్స్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనతికాలంలోనే ప్రేక్షకులకు ఇష్టమైన నటుడిగా మారిపోయారు. సిద్ధు పలు చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించినప్పటికీ.. ముఖ్యంగా ఆయన నటించిన 'డీజే టిల్లు' చిత్రం కల్ట్ స్టేటస్ సాధించింది. ఆ సినిమాలో సిద్ధు పలికిన అట్లుంటది మనతోని, నువ్వు అడుగుతున్నావా రాధిక వంటి మాటలు.. సోషల్ మీడియాలో మీమ్స్‌గా మారడమే కాకుండా, నిజ జీవితంలో యువత రోజువారీ సంభాషణలుగానూ మారిపోయాయి. అంతలా 'డీజే టిల్లు' చిత్రం, అందులోని సిద్ధు పాత్ర ప్రేక్షకులపై ప్రభావం చూపాయి. ఐకానిక్ క్యారెక్టర్ 'టిల్లు'తో ప్రేక్షకులను మరోసారి అలరించాలని నిర్ణయించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. 'డీజే టిల్లు' చిత్రానికి కొనసాగింపుగా 'టిల్లు స్క్వేర్' చేస్తున్నారు. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి.. టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చిత్ర బృందం ఈ సినిమా నుంచి ఇప్పటికే టికెట్టే కొనకుండా, రాధిక పాటలను విడుదల చేయగా.. రెండు పాటలూ విశేషంగా ఆకట్టుకొని, చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. ఫిబ్రవరి 7న సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా, చిత్ర బృందం ఈ సినిమా నుండి స్పెషల్ బర్త్డే గ్లింప్స్‌ను విడుదల చేసింది. రాత్ర సమయంలో కారు నడుపుతూ తన పక్కనే ఉన్న లిల్లీ(అనుపమ పరమేశ్వరన్) నుండి టిల్లు ముద్దును పొందడం మనం గ్లింప్స్ లో చూడవచ్చు. అతని గత పుట్టినరోజు గురించి లిల్లీ అడుగగా.. రాధికతో జరిగినప్పటి సంఘటనలను టిల్లు గుర్తు చేసుకోవడం ఆకట్టుకుంది. అయితే రాధికతో జరిగిన విషయాల గురించి టిల్లు పూర్తిగా చెప్పకుండా తనదైన హాస్య పద్ధతిలో సింపుల్ గా ముగించాడు. అలాగే ఆ విషయం అతనికి బాధ కలిగిస్తుంది కాబట్టి.. దాని గురించి ఇక ప్రశ్నలు అడగవద్దని లిల్లీని కోరతాడు. మొత్తానికి వీరి మధ్య సంభాషణ ఎంతో వినోదభరితంగా సాగింది. టిల్లుగా సిద్ధు జొన్నలగడ్డ తనకు మాత్రమే సాధ్యమైన రీతిలో మరోసారి డైలాగులతో మ్యాజిక్ చేశాడు.



# జాక్ - కొంచెం క్రాక్

## మోషన్ పోస్టర్ విడుదల



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లు సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. సిద్ధు జొన్నలగడ్డ తన స్క్రిప్ట్ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం సిద్ధు.. బ్లాక్బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు బాస్కర్తో ఓ సినిమా చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సిద్ధు పుట్టిన రోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు. నటుడు సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా అప్‌డేట్ వచ్చింది. జాక్ అనే టైటిల్తో.. కొంచెం క్రాక్ అనే ట్యాగ్ లైన్తో రాబోతోంది. టైటిల్ రివీల్‌తో పాటుగా మోషన్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సిద్ధు జొన్నలగడ్డ స్టైల్, చేతిలో గన్నుతో హైలెట్ అవుతున్నారు. ఇందులో సిద్ధుని పూర్తిగా చూపించకపోయినా కూడా.. మేకోవర్ ఎలా ఉంటుందో హింట్ ఇచ్చారు మేకర్లు. డబుల్ గన్, డబుల్ ఫన్ అనేలా ఈ చిత్రం ఉండబోతోంది. ఇందులో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య కథానాయికగా నటిస్తోంది. ఆద్యంతం వినోదభరితంగా ఈ సినిమా రూపొందనుంది.

# హారర్ థ్రిల్లర్ తిమిరం ప్రారంభం

నూతన నిర్మాణ సంస్థలు ఎస్కేఎస్ క్రియేషన్స్ అండ్ ప్రసన్న క్రియేషన్స్ పతాకంపై ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందనున్న హారర్ థ్రిల్లర్ తిమిరంచిత్రం బుధవారం ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ప్రశాంత్ గురువాన హీరోగా నటిస్తూ



దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రాహుల్ అయ్యర్, ప్రసన్న, వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇషా యాదవ్ కథానాయిక. హైదరాబాద్‌లోని పరమేశ్వర రామాలయంలో ఈ రోజు చిత్రీకరణ ప్రారంభమైంది. హీరో, హీరోయిన్‌పై చిత్రీకరించిన ముహుర్తపు సన్నివేశానికి నిర్మాతల్లో ఒకరైన వేణుగోపాల్ స్విచ్చాన్ చేయగా, ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రసాద్ క్లాప్ నిచ్చారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు ప్రశాంత్ గురువాన మాట్లాడుతూ ఓ ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న సరికొత్త హారర్ థ్రిల్లర్ ఇది. కథ మీద నమ్మకంతో నిర్మాతలు నాకు ఈ అవకాశం ఇచ్చారు. హీరోగా, దర్శకుడిగా ఇది నా మొదటి చిత్రం. కొత్తదనంతో కూడిన ఈ చిత్రం తప్పకుండా అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. నిర్మా తలు మాట్లాడుతూ మూడ నమ్మకాల మీద నడిచే హారర్ చిత్రమిది. రెండు షెడ్యూల్లో 30 రోజుల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం. వేసవిలో చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు.

# ప్రేమికుల జీవితాలను రిఫ్లెక్ట్ చేస్తుంది



మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా ట్రూ లవర్. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్‌రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ట్రూ లవర్ సినిమా ఈ నెల 10వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని హైలైట్స్ తెలిపింది హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ. నేను హైదరాబాద్ అమ్మాయిని. చిన్నప్పటి నుంచి కల్చరల్ యాక్టివిటీస్‌లో ఇంట్రెస్ట్ ఉండేది. స్కూల్, కాలేజ్ ఈవెంట్స్‌లో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేశాను. మ్యూజిక్ నేర్చుకున్నా. పాటలు పాడతాను. 2018లో మిస్ హైదరాబాద్‌గా సెలెక్ట్ అయిన తర్వాత నాకు సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్స్ మొదలయ్యాయి. ఆర్ట్ అంటే ఇష్టం ఉన్నా.. హీరోయిన్ అయ్యింది మాత్రం యాక్సిడెంటల్ గానే. చిన్నప్పటి నుంచి హీరోయిన్ కావాలనే డ్రీమ్స్ లేవు. వైజయంతీ మూవీస్ లో ప్రియదర్శితో కలిసి మెయిల్ వెబ్ సిరీస్ చేశాను.

# ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో హలోబేబి

హలో బేబీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్లో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, ఏడు వూర్వ చిత్రాలతో, ఇటీవల ఈ అవార్డు గెలుచుకున్న చిత్రాన్ని రూపొందించారు. దీనిని తిరుపతిలో సత్కరించారు మరియు ప్రముఖ నటి నందిత శ్వేత సమర్పించారు. హలో బేబి పేరుతో రూపొందిన ఈ చిత్రానికి ఎస్కెఎమ్ఎల్ మోషన్ పిక్చర్స్ రూపొందించిన కథాంశం, దీనికి రామ్ గోపాల్ రత్నం దర్శకత్వం వహించగా, సినిమాటోగ్రఫీ రమణ కె నాయుడు, సంగీతం: సుకుమార్ పమ్మి, ఎడిటింగ్ సాయిరామ్ తాటిపల్లి. ముఖ్యంగా, ఇది కావ్య కీర్తి పోషించిన సోలో క్యారెక్టర్తో



మొదటి హ్యాకింగ్ చిత్రం.
తెలుగు రాష్ట్రాల్లో 200కి పైగా థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేసిన మేకర్స్ హిందీలో కూడా రీమేక్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా విజయవంతంగా షూటింగ్ పూర్తి చేసుకుని యు/ఏ సెన్సార్ రేటింగ్ అందుకుంది. ఇండస్ట్రీలో తొలి హ్యాకింగ్ చిత్రంగా సెన్సార్ అధికారులు ప్రశంసలు కురిపించారు. నిర్మాతలు సినిమా నిర్మాణ సమయంలో వారి ప్రారంభ అంచనాలకు అనుగుణంగా అదనపు అవార్డులను ఆశించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044